



RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 276 బుధవారం 13 నవంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 276 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 WEDNESDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00

# ఆ విషయంలో ప్రతిపక్షాలు పీహెచ్‌డీ చేశాయి: ప్రధాని మోదీ



ముంబయి: ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారం టూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ..చంద్రాపుర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.భాజపా,శివసేన, ఎన్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "రెండున్నర ఏళ్లలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు. అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. 100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం. నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి" అని పేర్కొన్నారు."ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ డబుల్ పీహెడీ చేసింది. ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది. మీ ఐక్యతను నాశనం చేయాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) విదేశాల్లోనూ ఇదే విషయం చెబుతున్నారు. హస్తం పార్టీ కుట్రను భగ్నం చేసేందుకు మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.కాగా.. రాష్ట్రంలో మరోసారి అధికారం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్రంగా యత్నిస్తుండగా..గెలిచేందుకు మహా వికాస్ అఘాడీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

# రిలయన్స్ రూ.65 వేల కోట్ల పెట్టుబడి.. చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి వచ్చింది. రూ.65 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇం డస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పం దంలో భాగంగా రాష్ట్రంలో 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్‌లను రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. గత నెలలో రిలయన్స్ చైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తోన్న అనంత్ అంబానీని లోకేష్ ముంబయిలో కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి వారికి వివరించారు. ఏపీలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో ఇవాళ సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది.

# అత్యవసర పరిస్థితుల్లో విధులు.. 30 మంది సభ్యులతో 'స్వాట్ టీమ్' ఏర్పాటు



విశాఖ: అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న 30 మంది పోలీసు సిబ్బందితో 'స్వాట్ టీమ్'ను పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.ఆందోళనకారులు, నిరసనకా రులను అదుపు చేసేందుకు,

3వ పేజీలో

# ఏపీలో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులపై మరో కీలక అడుగు..!



అమరావతిఫ ఏపీలో కొత్తగా ఆరు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల ఏర్పాటు కోసం జరుగుతున్న ప్రయత్నాల్లో ఇవాళ మరో కీలక అడుగు పడింది. ఇప్పటికే ఈ ఆరు ఎయిర్ పోర్టుల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాల్ని గుర్తించిన ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు


3వ పేజీలో

# ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత



అమరావతి: ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత వ్యక్తం చేసింది. రిలయన్స్ సంస్థ 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేయనుం ది.గత నెలలో ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీలను ముంబయిలో మంత్రి నారా లోకేశ్ కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులపై అప్పుడే అనంత్ అంబానీ, లోకేశ్ మధ్య అవగా హన కుదిరింది. పెట్టుబడులకు పూర్థి స్థాయి రోడ్‌మ్యాప్‌తో ఇవాళ ముఖ్య మంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పం దం జరగనుంది. రిలయన్స్ పెట్టుబ డుల తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2.50 లక్షల మందికి ఉపాధి లంభించనుంది.

# బడ్జెట్‌కు సిద్ధమవుతోన్న నిర్మలమ్మ.. వచ్చే నెల రాష్ట్రాల ఆర్థికమంత్రులతో భేటీ



దిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కోసం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కసరత్తులు చేస్తున్నారు.దానిలోభాగంగా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఆమె భేటీ కానున్నారు. డిసెంబర్ 21-22 తేదీల్లో ఈ సమావేశం ఉండనుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. రాజస్థాన్‌లో ఈ సంప్రదింపులు జరగను ఓన్నాయి.ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి రాష్ట్రాలు తమ సూచనలు తెలియజేసేందుకు రెండురోజుల పాటు ఆర్థిక మంత్రులతో సీతారామన్ భేటీ కానున్నారు. అప్పుడే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కూడా ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈసారి జరగబోయేది 55వ జీఎస్టీ మండలి సమావేశం. ఇదిలాఉంటే.. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నవేళ సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశిం చారు. కానీ, దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది.బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరికి నివేదిక సమర్పిస్తారని ఆ సందర్భంగా నిర్మలా సీతారామన్ తెలిపారు. కాగా, జీవిత, ఆరోగ్యబీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గించడం పైనే మంత్రుల బృందం మొగ్గుచూపింది.

# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి: షర్మిల




విజయవాడ: జగన్ కు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం ఆయన స్వయంకృతాపరాధమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.151 స్థానాల్లో గెలిపిస్తే ప్రజలకు ఎన్నో మాయమాటలు చెప్పి ఆయన మోసం చేశారని ఆరోపించారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను గమనించి ప్రజలు 11 సీట్లే ఇచ్చారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "జగన్‌ను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు. ఎన్నికల్లో గెలిపించిన వారి తరపున పోరాడాల్సిన బాధ్యత లేదా? ఎన్నికల్లో 11 సీట్లైనా ఇచ్చారు. ఆ కృతజ్ఞతైనా ఉండాలి కదా! మైక్ ఇవ్వరు.. మాట్లాడనివ్వరు అంటూ అసెంబ్లీకి వెళ్లకపోవడం విడ్డూరంగా ఉంది. జగన్ అహంకారం, అజ్ఞానం బయటపడుతోంది. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం, సామర్థ్యం లేవా?దీనికి ఆయన సమాధానం చెప్పాలి. వైకాపా ఎమ్మెల్యేలనూ ఇవే ప్రశ్నలు అడుతున్నాం. సభకు వెళ్లకపోవడమంటే ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? బడ్జెట్ ప్రవేశపెడితే వైకాపా సభ్యులు కనీసం హాజరు కాలేదు. అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలి. అప్పుడు ఎన్నికలకు వెళితే ప్రజలే బుద్ధి చెబుతారు"అని షర్మిల అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదని షర్మిల అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు దాదాపు రూ.1.20లక్షల కోట్లు కావాలనే అంచనా ఉండగా.. కనీసం పావు వంతు కూడా కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఇది ప్రజా వంచన బడ్జెట్‌గా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు.

# అరెస్టుల వేళ.. వైఎస్ జగన్ బిగ్ స్టెప్..!



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో చోటు చేసుకుంటోన్న వరుస అరెస్టుల వ్యవహారం జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు చేరింది.పార్టీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తల అరెస్ట్ అంశాన్ని వైఎస్ఆర్సీపీ నాయకులు హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఆర్సీ తాత్కాలిక చైర్‌పర్సన్ విజయ భారతికి లిఖితపూరకంగా ఫిర్యాదు చేశారు.వైఎస్ఆర్సీపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబురావు, లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ తనూజా రాణి.. జాతీయ మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్‌పర్సన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో సోషల్ మీడియా అరెస్టులపై తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌హెచ్ఆర్సీని ఆశ్రయించినట్లు చెప్పారు.ఏపీలో తమ పార్టీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలను టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని, ఉద్దేశపూరకంగా కేసులను బనాయిస్తోందని వైవీ సుబ్బారెడ్డి, తనూజా రాణి, బాబురావు ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.ఈ క్రమంలోనే తమ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ.. చిత్రహింసలకు గురి చేస్తోందంటూ వైసీపీ నాయకులు మండిపడ్డారు. ఆయా విషయాలన్నింటినీ కూడా మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్‌పర్స్‌కు వివరించామని, లిఖితపూరకంగా ఫిర్యాదు చేశామని చెప్పారు.రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటన స్వేచ్ఛకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన వైవీ సుబ్బారెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి సుధారాణి, ఆమె భర్త వెంకటరెడ్డిని నాలుగు రోజుల పాటు అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నప్పటికీ పట్టించుకోవట్లేదని అన్నారు.ఈ అరెస్టుల వ్యవహారంపై తక్షణమే జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకోవాలని, సమగ్ర విచారణను జరిపించాలని విజ్ఞప్తి చేశారు. మానవ హక్కులను పరిరక్షించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి వైఎస్ఆర్సీపీ ఎంపీలు కోరారు.

# మణిపూర్ ఘటన.. పలువురు చిన్నారులు, మహిళలు మిస్సింగ్



ఇంఫాల్: మణిపుర్‌లో మరోసారి హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో సోమవారం నుంచి పలువురు మహిళలు, చిన్నారుల జాడ తెలియడం లేదు.వారి జాడ గుర్తించేందుకు భద్రతా సిబ్బంది ముమ్మర గాలింపు చేపడుతున్నారు. "కనిపించ కుండా పోయిన ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారుల కోసం బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.' అని మణిపుర్ పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం మీడియాకు వెల్లడించారు.మ ణిపుర్ లో సోమ వారం భద్రతా బలగాలతో జరిగిన భారీ ఎదురు కాల్పుల్లో 10 మంది కుకీ మిలిటెంట్లు హతమయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లకూ గాయాల య్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమ ంగా ఉందని అధికారులు తెలిపారు. "జిరిబామ్ జిల్లాలో సైనికుల్లా దుస్తులు ధరించిన మిలిటెంట్లు అధునాతన ఆయు ధాలతో బోరోబెక్రా పోలీస్ స్టేషన్‌పై విచక్షణరహితంగా కాల్పులు జరిపారు. దాని సమీపంలో ఉన్న సీఆర్‌పీఎఫ్ క్యాం పుపైనా దాడులు చేశారు. అనంతరం పక్కనే ఉన్న జకురా డోర్ కరోంగ్ గ్రామం వైపు దూసుకెళ్లి, అనేక దుకాణాలకు నిప్పుపెట్టారు. ఈ క్రమంలో భద్రతా దళాలు-మిలిటెంట్ల మధ్య భారీ స్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి" అని అధికారులు వివరించారు.జాతుల మధ్య వైరంతో గత ఏడాది మణిపూర్ భగ్గుమన్న విషయం తెలిసిందే. అప్పుడు ఎన్నో హింసాత్మక ఘటనలు చోటుచేసుకు న్నాయి. తర్వాత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల చర్యలతో కొద్దినెలలుగా కాస్త ప్రశాంత వాతావరణం కనిపిస్తోంది. ఈ తరుణంలోనే భద్రతాబలగాలు, మిలిటెంట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నిధులు రావాలి! నిశ్చయం కావాలి!

పర్యావరణ మార్పుల సమస్యపై ప్రపంచ దేశాలు మరోసారి చర్చకు కూర్చున్నాయి. పర్యావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) శిఖరాగ్ర సదస్సు 'కాప్-29' అజర్‌బైజాన్‌లోని బాకూలో సోమవారం మొదలైంది.బొగ్గు, ముడిచమురు, సహజవాయువుల వినియోగం నుంచి దూరం జర గాలని చరిత్రాత్మక ఒప్పందం కుదిరిన ఏడాది తరువాత జరుగుతున్న ఈ 12 రోజుల మేధామథనం అనేక విధాల ప్రాధాన్యం సంతరించుకుంది. గడచిన 2023, ఆ వెంటనే వర్తమాన 2024... ఇలా వరుసగా రెండో ఏడాది కూడా అత్యధిక వేడిమి నిండిన వత్సరంగా రుజువవుతున్న వేళ జరుగు తున్న సదస్సు ఇది. అలాగే, అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన కొద్ది రోజులకే ఇది జరుగుతోంది. పర్యావరణ సంక్షోభం వట్టి నాటకమన్నది ఆది నుంచి ట్రంప్ వైఖరి కావడంతో మిగతా ప్రపంచమంతా బాకూ వైపు ఆసక్తిగా చూస్తోంది.నిజానికి, ఈ 2024 చరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రతా నామ సంవత్సరం కానున్నట్లు కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ లాంటి నివేదికలు సూచిస్తున్నాయి. పారిశ్రామికీకరణ ముందు నాటి కన్నా 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర ఉష్ణోగ్రత ఎక్కువైన తొలి ఏడాదే ఇదే కానుంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పర్యవసానంగా కరవు, తుపానులు, వరదలు ప్రపంచమంతటిపై ప్రభావం చూపుతున్నాయి. ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కాప్-29 జరుగుతుండడం గమనార్హం. గమనిస్తే, ప్రపంచ కాలుష్య ఉద్గారాలలో ఇప్పటికే చైనా ప్రథమ స్థానంలో, అమెరికా రెండో స్థానంలో ఉంటే, భారత్ మూడో స్థానంలో నిలిచింది. అయితే, ఈసారి సదస్సుకు అమెరికా, చైనా, భారత్, బ్రిటన్, జర్మనీ, బ్రెజిల్, ఫ్రాన్స్ దేశాల అగ్రనేతలు హాజరు కావడం లేదు.అధ్యక్షుడు బైడెన్ రావట్లేదు. కొత్తగా ఎన్నికైన ట్రంప్ ఎలాగూ రారు. అయితేనేం, అమెరికా ప్రభావం ఈ కాప్-29పై అమితంగా ఉండనుంది. నిరుటి చర్చల్లో చేసుకున్న ప్రధాన వాగ్దానానికి కట్టుబడడంలో అనేక దేశాలు విఫలమయ్యాయి. ఉదాహరణకు, అన్ని దేశాల కన్నా అత్యధికంగా ముడిచమురును ఉత్పత్తి చేస్తున్న అమెరికా తన పద్ధతి మార్చుకోనే లేదు. ఇప్పుడు ట్రంప్ గద్దెనెక్కినందున చమురు ఉత్పత్తి, వినియోగం పెరుగుతుందే తప్ప తగ్గే సూచన లేదు. పర్యావరణ పరిరక్షణ చర్యల నుంచి అమెరికా పూర్తి దూరం జరిగినా జరగవచ్చు. ఇది ప్రమాద ఘంటిక. అగ్ర దేశాలు హాజరు కాకున్నా సమస్య తీవ్రతయితే మారదు. వాతావరణ సంక్షోభ నివారణకు మరిన్ని నిధులవసరం. అందుకే, కాప్-29 కొత్త వాతావరణ పరిరక్షణనిధిని ప్రాధాన్యాంశంగా ఎంచుకుంది.వర్ధమాన దేశాలు తమ ఉద్గారాల సమస్యను దీటుగా ఎదుర్కొని, పెరుగుతున్న వాతావరణ ముప్పును వీలైనంత తగ్గించాలంటే ఆ దేశాలకు తగినంత ఆర్థిక సహాయం అవసరం. అందుకు 100 బిలియన్ డాలర్ల వార్షిక లక్ష్యాన్ని 2009లోనే నిర్ణయించారు. 2020 కల్లా దాన్ని చేరాలని భావించారు. కానీ, అంతకంతకూ పెరుగుతున్న వాతావరణ సంక్షోభ పరిస్థితుల మధ్య ఆ నిధులు ఇప్పుడు ఏ మూలకూ రావు. కాబట్టి, వర్తమాన పరిస్థితులకూ, అవసరాలకూ తగ్గట్టు దాన్ని ఇప్పుడు సవరించుకోవాల్సిన పరిస్థితి. భాగస్వామ్య పక్షాలైన 198 దేశాలకూ వీటో ఉన్న నేపథ్యంలో ఏకాభిప్రాయ సాధన సులభమేమీ కాదు. అలాగే, ఈ మొత్తంలో ఎంత మేర ప్రజాధనం సేకరించా లనేది కూడా కీలక ప్రశ్నే. అనేక దేశాలు ఆర్థిక భారంతో ఉన్న వేళ దీని పైనా అందరి వైఖరీ ఒకేలా లేదు. అయితే, చర్యలు చేపట్టడం ఆలస్యమైన కొద్దీ మరింత భారీగా నిధులు అవసరమవుతాయి.నిధులెంత కావాలన్నదే కాదు... వాటిని ఎలా సేకరించాలి, పర్యావరణ మార్పుల కష్టనష్టాల నుంచి కోలుకొనేందుకు దేశాలకు ఎలా ఆ నిధుల్ని పంచాలి, సంక్షోభ పరిష్కారానికి రూపొందించాల్సిన ఆర్థిక వ్యవస్థ ఏమిటనేది కూడా సదస్సులో కీలక చర్చనీయాంశాలే. పర్యావరణ, ఆర్థిక, మానవ నష్టాలను నిరోధించాలంటే పరిస్థితి చేతులు దాటక ముందే ఉద్గారాల్ని తగ్గించడం కీలకం. వాతావరణ ఉత్పాతాలతో విస్తృతంగా నష్టం, పర్యవసానాలు తప్పవు. నష్టం పెరిగిన కొద్దీ ఆ దేశాల పునరుజ్జీవానికి మరింత ఖర్చవుతుంది. ఇప్పటికే ఉక్కిరిబిక్కిరి అవుతున్న పుడమి పరిస్థితి మరింత క్షీణించకుండా ఉండాలంటే, తక్షణ చర్యలు అవసరం. అభివృద్ధి చెందిన దేశాలు గతంలో కోవిడ్-19 సమయంలో తమ పౌరులకూ, వ్యాపారాలకూ అండగా నిలిచేందుకు 48 నెలల్లోనే దాదాపు 8 లక్షల కోట్ల డాలర్లను అందించి, ఆ సవాలును ఎదుర్కొన్నాయి. అప్పటి కోవిడ్‌లానే ఇప్పుడీ పర్యావరణ మార్పు సమస్యనూ అంతే అత్యవసరంగా చూడడం ముఖ్యం. ప్రజాధనంతో పాటు ప్రైవేట్ రంగ ఆర్థిక సాయం కూడా లేకుంటే కష్టమని కాప్-29 బాధ్యులు సైతం తెగేసి చెబుతున్నారు.హరిత పర్యావరణ నిధి అంటూ పెట్టినా, సమకూరింది తక్కువే. ఇప్పటికైతే ఏటా కనీసం లక్ష కోట్ల డాలర్లు అవసరమంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు బాధ్యతను విస్మరించి వ్యవహరిస్తుండడంతో, వర్ధమాన దేశాల స్వచ్ఛ అభివృద్ధి, దారిద్ర్య నిర్మూలనకు గండి పడుతోంది. అసలు ఆ నిధుల్లోనూ 60 శాతం పైగా రుణాలైతే, 30 శాతం పైగా ఈక్విటీలు. కేవలం 5 శాతమే గ్రాంట్లు. అసలే కునారిల్లుతున్న అనేక పేద దేశాలకు ఇది మోయలేని భారమే. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని, కాప్-29 చర్చించడం ముఖ్యం. బలమైన ఆర్థికవ్యవస్థగా రూపొందుతున్న భారత్ సైతం చొరవ తీసుకోవాలి. హరిత ఇంధన టెక్నాలజీ, పరిశోధన - అభివృద్ధి, తక్కువ ఖర్చు పరిష్కారాల వైపు ప్రపంచం దృష్టి సారించేలా చూడాలి. ఏమైనా, గండం గట్టెక్కాలంటే మరిన్ని నిధులు కావాలి. అదీ వేగంగా అందాలి. వనరుల సమీకరణ సాధ్యమేనని చరిత్ర చెబుతోంది గనక, ఇప్పుడిక రాజకీయ కృతనిశ్చయముందా అన్నదే ప్రశ్న. ఈ 12 రోజుల సదస్సులో దానికి సమాధానం స్పష్టం కానుంది.

## నవంబర్ 14వ తేదీ నుండి 3.0 ఎన్ పి డి యాప్ ద్వారా సర్వే



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 12: నవంబర్ 14వ తేదీ నుండి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి కుటుంబంలోని 18 సంవత్సరములు దాటిన అందరికీ ఎన్ సి డి ప్రోగ్రాం క్రింద గతంలో నిర్వహించిన డయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వే తో పాటుగా క్రొత్తగా కామన్ క్యాన్సర్లు అయిన నోటి క్యాన్సరు, రొమ్ము క్యాన్సరు, సర్వైకల్ క్యాన్సరు పై 3.0 ఎన్ పి డి యాప్ నందు సర్వే చేయుటకు పోస్టర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకట్ మురళి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్. శేషు కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమాలను రైతులు వినియోగించుకోవాలి.... ఏవో కిరణమై



రాయల్ జర్నలిజం (కాకుమాను) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాల ద్వారా రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని కే కిరణమై అన్నారు. మండల పరిధిలోని వల్లూరు, లింగంగుంటపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని కే కిరణమై మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వరి పొలాలను పరిశీలించామని. వాతావరణానికి అగ్గి తెగులు, కంకి నల్లి లను గుర్తించడం అని నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వి ఏ లు హేమంత్, శివ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీని సందర్శించిన ఆర్డీవో -జాన్ ఇర్విన్



రాయల్ జర్నలిజం ఒంటి మిట్ట నవంబర్ 12: ఒంటి మిట్ట మండల కేంద్రమైన దర్జీ పల్లె ఇసుక క్వారీని ఆర్డిఓ జాన్ ఇర్విన్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏట్లో నుండిఇసుక ను కూలీలతో డంపింగ్ చేసుకొని అక్కడ నుండి ఇసుకను తరలించాలని అన్నారు డైరెక్ట్ గా ఏట్లోకి వచ్చి ఇసుక తరలించకూడదని అలా తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుందామని ఎవరికైనా ఇసుక అవసరం ఉన్నవాళ్లు సొంత ట్రాక్టరు తెచ్చుకొని కూలిని పెట్టుకొని ఏట్లో నుండి తీసుకుపోవచ్చు అని అన్నారు తరలించాలని అటు కాకుండా యంత్రాలతో ఇసుకను తవ్వితే మీ లైసెన్స్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకే ఇవాళ అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకట రమణమ్మ ఎస్సై శివప్రసాద్ ఆర్ఐ భాస్కర్ రెడ్డి వీఆర్వో అంజి తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ




రాయల్ జర్నలిజం (కాకుమాను) స్థానిక మండల కేంద్రం కాకుమాను ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు ఎంపీడీవో యుగ కీర్తి అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఈవో పి ఆర్ డి, టి ఓ టి లు శిక్షణను ఇచ్చారు. మరి ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల ద్వారా నిర్వహించు విధివిధానాలు, అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన కల్పించారు. బుధవారం రోజు కూడా గ్రామపంచాయతీ సర్పంచులకు, వెలుగు కార్యాలయ వివో ప్రెసిడెంట్ లకు శిక్షణను ఇవ్వనున్నట్లు ఎంపీడీవో యువ కీర్తి తెలిపారు.

## సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం ఆహ్వానం



రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా) నవంబర్ 12: సోమలరాజు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ శివ రాజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీ శ్రీధర్ చామకూరి %ఖూఖా%ని ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం, పిల్లల దినోత్సవ వేడుకకు ఆహ్వానించారు. నవంబర్ 14న జరగనున్న ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి జాతీయ పురస్కారాలు కూడా అందజేయనున్నారు ఈ ఆహ్వానాన్ని అంగీకరించిన శ్రీ శ్రీధర్ చామకూరి %ఖూఖా% రాయచోటిలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఫౌండేషన్ టీమ్‌ను అభినందించారు. సామాజిక సేవలో ఫౌండేషన్ చేస్తున్న నిబద్ధతను ప్రశంసిస్తూ, ఈ కార్యక్రమంలో హాజరవుతానని హామీ ఇచ్చారు. ఆయన సాన్నిహిత్యం ఈ కార్యక్రమానికి మరింత ప్రతిష్టను తీసుకురానుంది, ఫౌండేషన్ యొక్క ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది.

## లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ ఉన్నప్పటికీ రైతులకు ఉపయోగం సున్న

రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లి నవంబర్ 11: 1982 రామ సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భూమిని కొనుగోలు చేసి మార్కెట్ యార్డు నిర్మించినారు 1988 ద్వారకా రెడ్డి గారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 30 సెంట్లు ఆవరణలో రేకులు షెడ్లు వేసినారు 1998 పెద్ద గోడౌన్లు కట్టడానికి పునాదులు కూడా కట్టినారు 17 ఎకరాల విస్తీర్ణంతో మార్కెట్ యార్డ్ ఉంది 9 ఎకరాల భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ కూడా కట్టినారు ఏడు ఎకరాలు చుట్టూ కాంపౌండ్ బ్యాలెన్స్ కూడా ఉంది యార్డు లోపల మూడించుల నీరు వచ్చే బోరు కూడా ఉంది ఇన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ లక్కిరెడ్డిపల్లి మండలంలో మామిడి రైతుల ఉన్నారు అలాగే గొర్రెలు మేకలు మేపే వారు కూడా ఉన్నారు కూరగాయలు పండించే వారు కూడా ఉన్నారు మార్కెట్ యార్డులో మామిడికాయలు మార్కెట్ పెట్టొచ్చు. పొట్టేలు గొర్రెలు అమ్ముకునే సంత పెట్టవచ్చు. రైతులకు ఉపయోగపడే రైతు బజార్లు పెట్టవచ్చు గవర్నమెంట్ కు ఆదాయాన్ని పెంచొచ్చు రైతులకు సౌకర్యాన్ని కల్పించి ఇంకొంతమందికి ఉద్యోగ అవకాశాలు కొంతమందికి కొన్ని రకాలుగా జీవనోపాధిని ఇవ్వగలిగిన మార్కెటీఆర్డు రైతులకు నిరుపయోగంగా ఉందనడానికి నిదర్శనం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అయినా ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టి రైతాంగానికి మేలు చేయాలని రైతన్నల ఆవేదన ఈ దేశానికి రైతే



వెన్నుముక

## గ్రామసభలు ద్వారానే భూమి సమస్యలు పరిష్కారం తహసిల్దార్ శ్రీనివాసులు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం : లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలో కుర్నూతుల అగ్రహారం సచివాలయం నందు మంగళవారం గ్రామసభ రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి, భూ సమస్యలు ఉన్నవారి నుండి రెవెన్యూ అధికారులు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి రీ సర్వేలను తప్పులను, జాయింట్ నెంబర్లను, మీ దగ్గరికి రెవెన్యూ సిబ్బంది సర్వేయర్ తో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ మాట్లాడుతూ గ్రామాలలో భూమి సర్వే సమయంలో భూమి కొలతలు తక్కువగా అన్న, ఒకరు భూమి మరొకరికి పోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని




అలాంటి సమస్య పరిష్కారం కోసమే గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాంటి సమస్య ఉన్నవారు గ్రామసభ లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలిపారు. గ్రామసభలో మదనమోహన్ అధికారులతో మాట్లాడుతూ గ్రామ సభలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రజలు భూ సమస్యల కొరకు ఎంతో ప్రయాసతో అధికారులు వద్దకు వస్తారని వారి సమస్యను సావిదానంగా విని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. తహసిల్దార్ శ్రీనివాసులు గారితో పాటు, మండల సర్వేయర్ మదన, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు,తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి రాష్ట్ర బిసి సాధికార కమిటి సభ్యులు మండ్ల రామాంజనేయులు, ఓబుల్ రెడ్డి,శివారెడ్డి, మోహన్, వెంకటరామిరెడ్డి, రమణ, తెలుగుదేశం పార్టీ తెలుగు యువ నాయకులు బాబా ఫక్రుద్దీన్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయం జిల్లాలో మరింత విస్తరింప చేయాలి... కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల ) నవంబర్ 12: బాపట్ల జిల్లాలో పంటల సాగు, ఉత్పత్తుల విస్తీర్ణం, ఆదాయం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించిన అంశాల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయం బాపట్ల జిల్లాలో మరింత విస్తరింప చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు మక్కువ చూపేలా అవగాహన కల్పించాలన్నారు. తద్వారా రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ప్రోటీన్ రైస్ ఉత్పత్తిని పెంచేలా చూడాలన్నారు. చిరుధాన్యాల సాగు ప్రతి మండలంలో ప్రారంభమయ్యేలా వ్యవసాయాధికా రులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. రైతులు పండించిన పంటలకు మంచి ధరలు లభించేలా ఆన్ లైన్ మార్కెటింగ్ విధానం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ధాన్యం సేకరణలో ఇతరుల జోక్యం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఆవులు, గేదెల ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలో పశు సంపద పెరుగుదలకు పశు వైద్యులు కృషి చేయాలన్నారు. కల్తీ పాల విక్రయాలను అరికట్టాలన్నారు. పాలు రవాణా చేసే ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలతో నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలన్నారు. పండ్ల తోటల విస్తీర్ణం పెంచాలని జామ, అరటి తోటలు, డ్రాగన్ ఫ్రూట్స్ పెంపకం వృద్ధి చేయాలన్నారు. సూక్ష్మ సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సముద్ర తీరం వెంబడి పెరిగే మొక్కలను ఎంపిక చేసి ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా నాటాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతంలో ఈ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికు లను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో సౌర విద్యుత్ వినియోగించేలా చూడాలన్నారు. విరివిగా సోలార్ యూనిట్లను మంజూరు చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణం కొరకు రూ.17.32 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లాలో 337 కిలోమీటర్ల మేర 67 రహదారుల మరమ్మతు పనులు చేపట్టిందన్నారు. విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలన్నింటిలో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. భావి భారత పౌరులు కానున్న విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు నీటి వనరులు పక్కాగా ఉండేలా పర్యవేక్షిం చాలన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తు లకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాన్ని సచి వాలయాలకు అనుసంధానిస్తామన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలను నడపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. "క్యాన్సర్ నివారణపై రూపొందిం చిన ప్రచార గోడ పత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ముఖ్యంగా అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాల న్నారు. వైద్యశాలల్లో పారిశుధ్య కార్యక్రమా లు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం మెరుగుపరచాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతీలో రక్తహీనత నివారించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కౌమార దశ బాలికలకు పరీక్షల నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు విజ్ఞతతో వ్యవహరించండి

- అన్నమయ్య, కడప జిల్లాల ఎస్పీ శ్రీ. వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ..
- కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టిపరిస్థితుల్లో పెట్టకండి
- వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసే విధంగానూ... పార్టీల మధ్య చిచ్చులు పెట్టిలాంటి పోస్టులకు దూరంగా ఉండండి
- మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడితే సహించం
- సోషల్ మీడియా అకౌంట్స్, పోస్టులను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందం ఏర్పాటు
- ప్రత్యేకంగా సి.ఐ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంలో సుశిక్షితులైన సిబ్బందిచే 24%ఇ%7 పర్యవేక్షణ
- సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోం... చర్యలుంటాయి
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పేక్ పోస్టులు పెట్టినా చట్టపరమైన కఠిన చర్యలు



రాయల్ జర్నలిజం, రాయాచోటి , నవంబర్ 12: : ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ , యూట్యూబ్, టెలిగ్రాం, తదితర సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు విజ్ఞతతో వ్యవహరించాలని, అన్నమయ్య, కడప జిల్లాల ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా, వ్యక్తిగత పేరుపైన ఫోటోలు మార్ఫింగ్ చేసిన, మాన అభిమానాలు దెబ్బ తినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన, అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా మతపరమైన, సున్నిత అంశాల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రత లకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అసభ్యకరమైన పోస్టులు పెట్టే వారిపై సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగం నందు ప్రత్యేక నిఘా ఉంచామని,సదరు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవ్వరూ. నమ్మవద్దని ఎస్.పి గారు సూచించారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి లేదా ఫార్వర్డ్ చేసి వారిపై నిఘా ఉంటాయని, నిజానిజాలు తెలుసుకోకుండా సోషల్ మీడియా లో పోస్ట్ చేసే వారిపై, షేర్ చేసే వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనాలోచితంగా పోస్టులు పెట్టడం వల్ల జరిగే కీడును గుర్తించాలన్నారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే పోస్టులు ఎట్టిపరిస్థితుల్లో పెట్టవద్దని సూచించారు. వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసే విధంగానూ పార్టీల మధ్య చిచ్చులు పెట్టేలాంటి పోస్టులకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడితే సహించబోమన్నారు. సోషల్ మీడియా అకౌంట్స్, పోస్టులను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంకేతిక పరిజ్ఞానంలో సుశిక్షితులైన సి.ఐ మరియు సిబ్బందిచే 24%ఇ%7 పర్యవేక్షణ చేపట్టామన్నారు. సోషల్ మీడియా ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవాలను వక్రీకరిస్తూ ఎవరికి తోచిన విధంగా వారు పోస్టులు పెట్టి మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ... వ్యక్తిగత ప్రతిష్టకు దెబ్బ తీసే విధంగా పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను ప్రత్యేక సైబర్ బృందం నిరంతరం పర్యవేక్షిస్తుంటా రన్నారు.విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో పోస్టులు పెట్టిన వ్యక్తుల వివరాలను రాబట్టడం... వారికి నోటీసులు జారీ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమిస్తుందన్నారు. తాము పోస్టు పెట్టేటపుడు ఇతరుల మతాలు, కులాలు, మనోభావాలకు, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించకుండా ఉండాలన్నారు. పోస్టుల్లో వాస్తవాలను వక్రీకరించడం, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు చేయడం వలన ఇతరుల మనోభావాలు దెబ్బ తింటాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. సోషల్ మీడియాను పాజిటివ్ విషయాలను విస్తృతం చేసేందుకు, దూర ప్రాంతాల్లో ఉన్న మిత్రులు, బంధువులను దగ్గరి చేర్చే విధంగా వినియోగించుకోవాలని కోరారు. చాలామంది యువత సోషల్ మీడియాకు అలవాటు పడి, సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలనే లక్ష్యంతో ఫేక్ అకౌంట్స్ ప్రారంభించి, అనుచిత పోస్టులు పెట్టి, చట్టాన్ని అతిక్రమిస్తున్నారన్నారు. అంతేకాకుండా, తమ విలువైన సమయాన్ని వృదా చేసుకొంటూ, లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. యువత, ప్రజలు సోషల్ మీడియాను పాజిటివ్ కోణంలో వినియోగించుకోవాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉన్నామని ఇతరులచే గుర్తింపు పొందేందుకు విద్వేషాలు రెచ్చగొడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపైనా, వారిని ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య మరియూ కడప జిల్లాల ఎస్పీ శ్రీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు నెటిజన్లను హెచ్చరించారు.

# అత్యవసర పరిస్థితుల్లో విధులు.. 30 మంది సభ్యులతో 'స్వాట్ టీమ్' ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)



గుంపులను చెదరగొ ట్టేందుకు ఈ స్వాట్ టీం ఉపయోగ పడుతుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. విశాఖ కైలాసగిరిలోని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద శిక్షణ పూర్తి చేసు కున్న స్వాట్ టీంతో జిల్లా ఎస్పీ మాట్లా డారు.30 మందితో ఉన్న ఈ బృందంలో మహిళా సిబ్బంది సైతం ఉన్నారని ఎస్పీ తెలిపారు. వీరంతా ప్రత్యేకమైన యూనిఫామ్ ధరించి విధులు నిర్వహిస్తార న్నారు. ఈ సందర్భంగా వారికి అందించిన హెల్మెట్, లాఠీ, స్టోన్ గార్డ్, లాంగ్ రేంజ్, షార్ట్ రేంజ్ షెల్స్, స్మోక్ షెల్స్, గ్యాస్‌గన్, రైట్ గేర్ ఎక్విప్‌మెంట్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. ఆందోళనకా రులను వాహనాలు ఎక్కించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలను ఎస్పీ వివరించారు. స్వాట్ టీం తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు.

# ఏపీలో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులపై మరో కీలక అడుగు..!

(మొదటి పేజీ తరువాయి)

పంపడం, వాటికి కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలపడం, వాటి ఆధారంగా ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తదుపరి అధ్యయనం కోసం సిద్ధం కావడం జరిగిపోయాయి.ఇప్పుడు ఈ అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేస్తోంది.రాష్ట్రంలో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల ఫీజిబులిటీ స్టడీ కోసం రూ. 2.27 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. ఇందులో కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని , అన్నవరం, తాడేపల్లి గూడెం, ఒంగోలులో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం జరగనుందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.ఈ ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని, కార్గో సేవలను పెంచడం, ప్రయాణీకులకు మరింత విస్తృతంగా సేవలు అందించాలన్న ఆలోచన సాకారం అవుతుందన్నారు.. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాధ్యాసాధ్యాలపై ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. దీంతో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి, నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని తెలిపారు.ఇందుకోసం కుప్పంలో 1501 ఎకరాలు, నాగార్జున సాగర్ - 1670 ఎకరాలు, తాడేపల్లి గూడెం - 1123 ఎకరాలు, శ్రీకాకుళం - 1383 ఎకరాలు, తుని - అన్నవరం - 787 ఎకరాలు, ఒంగోలు - 657 ఎకరాలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందుబాటులో ఉన్నట్లు కలెకర్ట్ ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందింది. ఈ భూముల్లో ఎయిర్ పోర్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై ముందస్తు అధ్యయనానికి ప్రాథమికంగా 9 అంశాలకు సంబంధించి, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సాంకేతిక కమిటీ అధ్యయనం చేయనుంది.ఈ అధ్యయనంలో 9 అంశాలు (ప్రతిపాదిత భూమిలో %ఔ+ూ%- 84 వ్యవస్థ, రెవెన్యూ మ్యాప్, ప్రతిపాదిత భూమి లైన్ డైయాగ్రమ్ స్కెచ్, ప్రతిపాదిత భూమి విండోర్స్ డయాగ్రమ్, కాంటూర్ మ్యాప్, ప్రతిపాదిత సైట్ లో ప్లాన్ చేయబడిన క్రిటికల్ ఎయిర్ క్రాఫ్ట్ టైప్, 1:50000 లో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, గత 10 ఏళ్లలో మెటలార్జికల్ డిపార్ట్ మెంట్ డేటా, టైప్ ఆఫ్ ఆపరేషన్స్ డిసైర్డ్ - ప్రతిపాదిత ఎయిర్ పోర్టు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన భూమిలో అధ్యయనం చేయనున్నారు. ఇందుకోసం ఒక్కో ఎయిర్ పోర్టుకు రూ. 37.87 లక్షల చొప్పున రూ.2.27 కోట్లు విడుదల చేస్తున్నారు.ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ఒక నిర్ణయానికి రానుంది. అటు ఇప్పటికే నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్ పోర్టుకు సంబంధించి, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా తగిన భూమి కోసం అధ్యయనం చేసి కేంద్రానికి నివేదికలు ఇచ్చింది. దీంతో కలిపి మొత్తం 7 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు రాబోతున్నాయి.

# సౌర వెలుగులు సులభతరం



ఆదోని : సౌర విద్యుత్తు ఇక సులభతరం కానుంది. సహజ వనరులను రక్షించుకుని (నీరు, బొగ్గు) ప్రకృతిని సంరక్షించాలనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని తెరపైకి తెచ్చింది.ప్రస్తుతం గృహోపయోగానికి వర్తింపచేస్తున్నారు. ఇళ్ల అవసరాలకు ఈ పథకం కింద లబ్ధి పొంది నెలకు వచ్చే విద్యుత్తు బిల్లుల భారం దూరం కానుంది. ఒక కిలో వాట్ సౌర విద్యుత్తు ఏర్పాటుకు సుమారు రూ.60-70 వేల దాకా ఖర్చవుతుంది. కిలో వాట్ల సామర్థ్యం పెరిగేకొద్దీ ఖర్చు పెరుగుతుంది. పెట్టిన ఖర్చులో కొంత మేర కేంద్ర ప్రభుత్వం రాయితీ సైతం అందిస్తోంది.

**నమోదు ఇలా..**

సౌరవిద్యుత్తు సౌకర్యం కావాల్సిన వారు పీఎం సూర్య ఘర్ యోజన యాప్‌లో పేరు నమోదు చేసుకోవాలి. ఇందులో వెండర్ల (కాంట్రాక్టర్లు) వివరాలు ఉంటాయి. మనకు నచ్చిన వారిని ఎంచుకోవాలి. మన ఇంటికి ఎన్ని కిలో వాట్ల మేర విద్యుత్తు అవసరమో ఎంచుకుని.. నమోదు చేసుకోవాలి. ఇందులో ఒకటి నుంచి రెండు, మూడు కిలోవాట్ల వరకు పథకం వర్తింపచేశారు.

**మిగులుకు నగదు చెల్లింపులు**

ఇళ్లపై బిగించిన సౌర ఫలకాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి అయి, నేరుగా తీగల ద్వారా విద్యుత్తు నియంత్రికలకు వెళ్తాయి. అక్కడి నుంచి తిరిగి ఇళ్ల సర్వీస్ తీగల నుంచి ఇళ్ల అవసరాలకు సరఫరా అవుతాయి. ఇందుకు మధ్యలో విద్యుత్తు శాఖాధికారులు ప్రత్యేక మీటరు బిగ్గిస్తారు. ఈ మీటరు మన ఇంటి నుంచి ఎన్ని యూనిట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తి అయింది.. ఎంత వినియోగించాం.. మిగులుబాటు ఎంత? ఈ లెక్కలు నమోదవుతాయి. విద్యుత్తు శాఖ ఆరు నెలలకోసారి లెక్కించి.. యూనిట్‌కు మార్కెట్ ధరను బట్టి (ప్రస్తుతం రూ.2.90) వినియోగదారిని బ్యాంకు ఖాతాలో సొమ్ము జమచేస్తారు. ఒక వేళ సౌర విద్యుత్తు ఉత్పత్తి కంటే.. అధికంగా వినియోగిస్తే వాటికి వినియోగదారుడు బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇక విద్యుత్తు కోతల సమయంలో.. సాధరణ సర్వీస్‌లానే సౌర విద్యుత్తు కోత ఉంటుంది.

**స్థలం తక్కువ.. ప్రయోజనాలు అధికం**

సౌర విద్యుత్తు వినియోగానికి స్థలం తక్కువ, ప్రయోజనాలు అధికంగా ఉన్నాయి. ఇందుకు అనువైన మేడ ఉంటే చాలు. ఒక కిలోవాట్‌కు 810, రెండు, మూడు కిలోవాట్లకు 1012 కొలతల్లో స్థలం ఉండాలి. ఒక్క సౌర ఫలకం 50 వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఈ లెక్కన ఒక కిలో వాట్‌కు రెండు, రెండుకు నాలుగు, మూడు కిలో వాట్లకు ఆరు సౌర ఫలకాలు అమరుస్తారు. ఒక కిలో వాట్ సౌరఫలకం రోజుకు నాలుగు యూనిట్ల చొప్పున విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. అంటే నెలకు 120 యూనిట్లు. రెండు కిలోవాట్లకు 8చొప్పున నెలకు 240 యునిట్లు, మూడు కిలోవాట్లకైతే 12 యూనిట్లు, నెలకు 360 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది.

పథకం: ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన
చెల్లిస్తున్న విద్యుత్తు బిల్లు: రూ.41 కోట్లు
గృహ విద్యుత్తు కనెక్షన్లు: 11 లక్షలు
వినియోగంలో ఉన్నవి: 53
వెండర్‌లు ఎంచుకున్నవారు: 416
వచ్చిన దరఖాస్తులు: 2,300

# ఈ నెల 17న శ్రీముఖలింగంలో బాలియాత్ర - అంటే ఏంటి, ఏం చేస్తారు!



అమరావతి : బాలియాత్ర అంటే..ప్రపంచానికి సముద్రయానం తెలియని రోజుల్లో 5 వేల సంవత్సరాల పూర్వం మన పూర్వీకులైన కళింగసీమ ప్రజలు తమ నౌకలపై సరుకులతో తూర్పు ఆగ్నేయ దేశాలైన ఇండోనేసియా, మలేసియా జావా, సుమిత్ర,సింగపూర్, శ్రీలంక, చైనా తదితర దేశాలకు వ్యాపార నిమిత్తం ఇండోనేషియాలోని బాలి ద్వీపానికి బయలుదేరేవారు. అలా బయలు దేరిన మన ప్రాంత ప్రజలు క్షేమంగా వెళ్లి లాభాలతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ మన మహిళలు కార్తీక పౌర్ణమి తర్వాత వచ్చే మూడు రోజులు శ్రీముఖలింగం పుణ్య క్షేత్రంలోని వంశధార నదీ తీరంలో అరటి దొప్పలపై దీపాలు వదిలి దీపోత్సవం గావించేవారు.

**బాలి యాత్ర ఎందుకు పునః ప్రారంభించాలి**

ఒక మహర్షి శాపం తగిలి కళింగసీమ ప్రజలు తమ పూర్వీకుల సాంప్రదాయమైన బాలి యాత్ర చేయడం మర్చిపో యారు. ఫలితంగా తమ పితృ దేవతల అనుగ్రహాన్ని కోల్పోయి తమ రాజ్యాన్ని పోగొట్టుకుని, విభజించబడి (ఒడిస్సా, ఉత్తరాంధ్ర) వలస పాలకుల చేతిలో నిరాదరణకు గురై, తమకు అందుబాటులో ఉన్న నీటిని కూడా వాడుకోలేక (ఒడిశా, ఆంధ్ర అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాలు) అభివృద్ధికి దూరంగా, పాలితులుగా ఉండి పోతారని, తమ భూములు, ఖనిజాలు, కొండలు ,వనరులు అన్యాక్రాంతమై వలస కూలీలుగా మారి దేశాలు పట్టుకు తిరుతారని, స్థానికేతరుల అజమాయిషీ, పెత్తనం స్థానికులపై అధికమవుతుందని, స్థానికేతరులు స్థానికుల హక్కులను హరించివేస్తారని చైనా యాత్రికుడు హుయాన్ త్సాంగ్ ఒక గ్రంథంలో రాశాడు.కొంత కాలం క్రితం వరకు శ్రీముఖలింగంలో వంశధార నదీ తీరంలో కార్తీక పౌర్ణమి తరువాత మూడు రోజులపాటు బాలియాత్ర జరిగేది. తరువాత ఆ సంప్రదాయం ఆగిపోయింది. అందుకే కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందడానికి నాటి ప్రాచీన కళింగసీమ సాంప్రదాయమైన బాలి యాత్రను పునః ప్రారంభించాలని భక్తులు నిర్ణయించారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వమే ఈ బాలియాత్రను శ్రీముఖలింగం లో అధికారికంగా నిర్వహించేలా కార్యాచరణ చేయాలని భక్తులు కోరుతున్నారు.

**ఓ సాహసయాత్ర**

బాలి యాత్ర ఒక సాహస యాత్ర. ఈ నౌకాయానంలో తుఫానుల వలన, సముద్ర జీవుల దాడుల వలన, అనారోగ్యం వలన ఎంతో మంది చనిపోయేవారు. వారి సాహసం కళింగసీమకు భారత దేశంలోనే కాక ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాయి. 5 వేలు సంవత్సరాలుగా సముద్ర యానంలో చనిపోయిన మన పూర్వీకుల ఆత్మ శాంతి కలగాని నివాళులు అర్పించడం ద్వారా వారి ఆశీస్సులు పొంది, అన్ని కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.బాలయాత్రలో అన్ని కుటుంబాలు పాల్గొనాలని...ముఖ్యంగా ఆడపడుచులు మెట్టినింట సౌభాగ్యం, పుట్టినింటి ఆనందం కోసం ఈ దీపోత్సవంలో పాల్గొనాలని భక్త బృందం పిలుపునిచ్చింది. ఆ రోజు శ్రీముఖలింగం రాలేని వారు మీకు అందుబాటులో ఉన్న నదుల్లో, చెరువుల్లో లేదా ఇంట్లోనే ఒక బకెట్ నీళ్లలో అరటి దొప్పలో దీపాలు వదలండి, 2 సంవత్సరాలు అలా చేసి 3వ సంవత్సరం శ్రీముఖలింగం వచ్చి ముఖలింగేశ్వరుని దర్శనం చేసుకుని ఆ ఏడాది బాలి యాత్రలో పాల్గొని మీ పూర్వీకుల ఆత్మశాంతికి ప్రయత్నించండి అని పిలుపునిచ్చారు.

# కుంభమేళాలో ముస్లింల ప్రవేశం ఉంటుందా ? చరిత్ర ఏం చెబుతుందో తెలుసా ?



అమరావతి : కుంభమేళా గురించిన మొదటి చారిత్రక ప్రస్తావన చైనా యాత్రికుడు హ్యూయెన్ త్సాంగ్ వర్ణనలో కనిపిస్తుంది. అతను ఏడవ శతాబ్దంలో భారతదేశానికి వచ్చి క్రీ.శ.644లో ప్రయాగకు వెళ్లాడు.అక్కడ అతను కనౌజ్ చక్రవర్తి హర్షవర్ధనుడిని చూశాడు. అతను ఈ కుంభమేళలో ప్రతిదీ దానం చేస్తాడు. తన శరీరానికి ధరించిన దుస్తులను కూడా దానం చేశాడు. ఒక విధంగా కుంభమేళా అప్పటి భారతదేశంలోని అన్ని వర్గాలు, వర్గాలు, ఆలోచనలను ఏకం చేసే ప్రయత్నం జరిగింది. ఇక్కడ చర్చలు జరిగాయి . కొత్త మార్గం ఏర్పడింది. ఇది 'వదే వాడే జయతే తత్త్వబోధ' అనేదానికి నిదర్శనం. ప్రయాగలో జరిగిన కుంభమేళాలో ప్రముఖ పండితుడు కుమారిల్ భట్‌ని కలవడానికి ఆదిశంకరాచార్య వచ్చారని కూడా చెబుతారు. కానీ కుమారిల్ భట్ తన గురువు చేసిన ద్రోహం కారణంగా బాధపడ్డాడు. అతను శంకరాచార్యులతో వాదించకముందే అగ్నిలోకి ప్రవేశించాడు. అతను శంకరాచార్యునితో ఎటువంటి చర్చలు జరుపలేదు.ఆదిశంకరాచార్య కంటే కొంత కాలం ముందు, బౌద్ధమతం చాలా శక్తివంతమైనది. దేశంలో విస్తృతంగా వ్యాపించింది. ప్రజలు వైదిక విశ్వాసాన్ని మరచిపోయారు. కుమారిల్ భట్ సనాతన్ మాట్‌ను పునరుద్ధరించారు. బౌద్ధమతాన్ని తిరస్కరించడానికి, అతను దానిలోకి దీక్ష తీసుకున్నాడు. తన బౌద్ధ గురువు సూత్రాలను గ్రహించి వాటిని తిరస్కరించాడు. కానీ తరువాత అతను తన గురువుకు ద్రోహం చేశానని భావించి, ప్రయాగలోని కుంభమేళాలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదిశంకరాచార్యులు ఆత్మాహుతి చేసుకున్నప్పుడు అక్కడ ఉన్నారు. కానీ ఇద్దరి మధ్య సంభాషణ లేదు. కుమారిల్ భట్ వేదాలను అపౌరుషేయమని ప్రకటించారు. కానీ బౌద్ధ పండితులు ఆయనను సగుణ బ్రహ్మ ఘాతాంకిగా పిలుస్తున్నారు. అతను మందన్ మిశ్రా, భవభూతి గురువు. హర్షవర్ధన చక్రవర్తి కుమారిల అభిమాని అని కూడా చెబుతారు.కుంభమేళాలో పరస్పర విరుద్ధమైన ఆలోచనలు, అభిప్రాయాలు లేదా వర్గాలను ప్రచారం చేయకుండా ఎవరిపైనా ఆంక్షలు లేవు. తరచుగా గెలిచిన పండితుడు బహుమతిని అందుకుంటాడు. అక్కడ ఉన్న ప్రజలు విజేత ఆలోచనలతో బయలుదేరుతారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అన్ని ఆలోచనల సంగమం జరిగేలా ఈ సభ జరుగుతోంది. తమిళ సంగమన్ తరహాలో, ఇది హిందువులలోని వివిధ వర్గాల మధ్య చర్చా మాధ్యమం. చక్రవర్తి హర్షవర్ధన్ స్వయంగా బౌద్ధమతం అనుచరుడు, కానీ అతను వైదికులను కూడా గౌరవించాడు. శ్రమణ, బ్రాహ్మణులిద్దరూ పరస్పరం చర్చించుకోవడానికి అనుమతించబడ్డారు. తరువాత కూడా వైష్ణవ, శైవ, శాక్త, వామాచారి మొదలైన అన్ని వర్గాల ఋషులు, సాధువులు ఇక్కడ గుమిగూడారు. వీరంతా తమలో తాము వాదించుకునేవారు. జైన, బౌద్ధ సన్యాసుల శిబిరాలు కూడా నిర్వహించబడ్డాయి. ఎవరూ ఇక్కడికి రాకుండా నిషేధించలేదు.భారతదేశంలో ఎవరు పాలించినా, ఈ సభలో ఎవరి కదలికలను ఎవరూ పరిమితం చేయలేదు, ఇక్కడ ఎలాంటి దోపిడీ జరగలేదు. అయితే, హరిద్వార్ కుంభ్ 1398 ఏడీలో తైమూర్ లాంగ్ చేత దాడి చేయబడింది. ఈ దాడిలో వేలాది మంది భక్తులు మరణించారు. ఆ సమయంలో భారతదేశం సుల్తానేట్ క్రింద ఉంది. ఫిరోజ్ షా తుగ్లక్ ఇక్కడ పాలకుడు, కానీ తైమూర్ దాడి చేసేవాడు. అతను ఢిల్లీలో లక్ష మందిని చంపాడు. 17వ శతాబ్దపు ఖలాసత్-ఉల్-తవారిఖ్ పుస్తకంలో కుంభమేళాలో జరిగిన ఊచకోత గురించి ప్రస్తావించబడింది. దాడి చేసేందుకు తైమూర్ లాంగ్ భారత్‌కు వచ్చినప్పుడు, హరిద్వార్‌లో చాలా మంది డబ్బుతో గుమిగూడారని అతనికి తెలిసింది. అతను అక్కడ దాడి చేసి వేలాది మందిని చంపాడు. తైమూర్ తన ఆత్మకథ తుజాక్-ఏ-తైమూర్‌లో వ్రాశాడు. ఢిల్లీని జయించిన తర్వాత, చాలా మంది హిందూ ప్రజలు తమ భార్యలు, పిల్లలతో కుటిల లోయ (హరిద్వార్)కి వచ్చారని, వారితో పాటు చాలా సంపద, జంతువులు మొదలైనవాటిని తెలుసుకున్నాడు. ఈ వార్త అందుకున్న తర్వాత, మధ్యాహ్నం ప్రార్థనలు చేసిన తర్వాత, నేను అమీర్ సులేమాన్‌తో కలిసి దర్రా-ఎ-కుటిలా వైపు వెళ్లాను. తైమూర్ చరిత్రకారుడు షరీఫుద్దీన్ యాజ్దీ ఈ ప్రదేశంలో వేలాది మంది హిందువులు చంపబడ్డారని చెప్పారు.దీని తరువాత, హరిద్వార్ కుంభ్‌లోని గృహస్థులపై నిషేధం విధించబడింది. దాడి చేసేవారి నుండి వారిని రక్షించడానికి, 1565లో మధుసూదన్ సరస్వతి అటువంటి సాధువుల సైన్యాన్ని పెంచారు. వారు కుంభంలో స్నానం చేయడానికి వచ్చే ప్రజల పై దాడి చేసిన వారి నుండి రక్షించగలరు. అక్బర్ కాలంలో, హిందూ గృహాలు మళ్లీ హరిద్వార్ వెళ్లడం ప్రారంభించాయి. రాజా మాన్‌సింగ్ స్వయంగా హరిద్వార్ కుంభ్‌కు చాలాసార్లు వెళ్లారు. హరిద్వార్ కుంభ్‌లో అనేక ఇతర మారణకాండలు జరిగాయి. అయితే అవి వర్గాల మధ్య పరస్పర పోటీ కారణంగా జరిగాయి. 1760లో హరిద్వార్ కుంభ్ సందర్భంగా శైవ, వైష్ణవ శాఖలకు చెందిన ఋషులు పరస్పరం ఘర్షణ పడ్డారు. ఇందులో 1800 మంది సాధువులు ప్రాణాలు కోల్పోయారు. దీని తర్వాత హరిద్వార్ కుంభ్ సన్యాసిలకు మాత్రమే అయింది. ఇదిలా ఉండగా, 10 ఏప్రిల్ 1796న, పంజాబ్‌లోని ఉదాసి వర్గానికి.. గుసాయి వర్గానికి మధ్య జెండాను ఎగురవేసే స్థలంపై వివాదం జరిగింది. పంజాబ్ నుండి వచ్చిన ఉదాసీ సాధులతో పాటు పాటియాలా నుండి 10-12 వేల మంది సిక్కు గుర్రపు సైనికులు ఉన్నారు. ఈ వ్యక్తులు గుసాయిలపై దాడి చేశారు. అందులో చాలా మంది పురుషులు, మహిళలు మరణించారు.1803లో రెండవ ఆంగ్లో-మరాఠా యుద్ధం తరువాత, అప్పర్ దో-ఆబ్ బ్రిటిష్ వారి వద్దకు వెళ్ళాడు. అందువల్ల హరిద్వార్ కుంభ్ సామాన్య ప్రజలకు మూసివేయబడింది. దీని తరువాత, 1820లో హరిద్వార్ కుంభ్ జరిగినప్పుడు, తొక్కిసలాట జరిగింది, ఇందులో దాదాపు 500 మంది మరణించారు. ఆ తర్వాత జరిగిన రెండు కుంభాలలో 1856లో సాధారణ ప్రజానీకం రాలేదు, సాధువులు మాత్రమే వచ్చారు. కంపెనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టిన సాధువులు వారిలో ఉన్నారని తరువాత వెల్లడైంది. దీని తరువాత, 1906 నాటి హరిద్వార్ కుంభ్ వెలుగులోకి వస్తుంది, అందులో అతిపెద్ద డేరా పాటియాలా మహారాణిది. అప్పుడు దేశంలో ఇన్ఫ్లుఎంజా వ్యాపించింది, దీని కారణంగా 1918 కుంభ్ జరగలేదు. 1945లో ప్లేగు వ్యాధి కారణంగా కుంభమేళాలను ప్రతిచోటా నిషేధించారు. ఋషులు మాత్రమే స్నానం చేశారు. 1950 హరిద్వార్ కుంభ్‌కు గృహస్థులు కూడా వచ్చారు.రాక్షసులు జయంత్‌ను పట్టుకున్నారు. అమృత కలశం కోసం ఇద్దరి మధ్య గొడవ ప్రారంభమైంది. 12 రోజుల పాటు భీకర యుద్ధం కొనసాగింది. ఈ గందరగోళంలో కుండ చిందిన ప్రయాగ్, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో కొన్ని చుక్కలు పడ్డాయి. సూర్యుడు, చంద్రుడు దేవతలకు సహాయం చేసారు. ఇంద్రుని భయం కారణంగా శని ఈ సమయంలో అమృతం కుండను రక్షించాడు. తర్వాత విష్ణువు స్వయంగా మోహినీ అవతారం ఎత్తి ఇద్దరినీ శాంతింపజేశాడు. మోహిని అమృతాన్ని అందరికీ పంచింది. ఈ యుద్ధం 12 రోజుల పాటు కొనసాగింది. దేవతల ఒక రోజు భూమి 12 సంవత్సరాలకు సమానం కాబట్టి, ప్రతి 12 సంవత్సరాలకు ఈ నాలుగు ప్రదేశాలలో కుంభమేళా నిర్వహిస్తారు.మహాకుంభం 12 రోజులలో అంటే 12 సార్లు 12 అంటే 144 సంవత్సరాలలో జరుగుతుంది. ఇది ప్రయాగలో మాత్రమే నిర్వహించబడుతుంది. ప్రయాగ్, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో కుంభమేళా ఎప్పుడు నిర్వహించబడుతుందనే జ్యోతిష్య లెక్కలు భిన్నంగా ఉంటాయి. ఈ లెక్కల ఆధారంగా ప్రతి మూడేళ్లకోసారి ఎక్కడో ఒకచోట కుంభమేళా నిర్వహిస్తారు. మకర సంక్రాంతి నుండి ప్రారంభమయ్యే కార్యక్రమాలలో, భారతదేశంలోని ప్రతి ప్రాంతం నుండి ఋషులు, సాధువులు వచ్చి వారి శిబిరాలను ఏర్పాటు చేస్తారు.అయితే ఇప్పుడు వ్యాపారుల కుంభ రాశిగా మారింది. దేశంలోని నలుమూలల నుంచి వ్యాపారులు ఇక్కడికి వస్తుంటారు. కుంభ్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది, చాలా మంది ఔత్సాహిక పాత్రికేయులు, కార్పొరేట్ నిపుణులు కూడా అక్కడి నుండి వస్తారు. కుంభ్ ద్వారా వారి వ్యాపారాన్ని విస్తరించడం, వారి ఉత్పత్తుల కోసం కస్టమర్‌లను కనుగొనడం ప్రతి ఒక్కరి లక్ష్యం. ఏ వ్యాపారవేత్త ఈ అవకాశాన్ని కోల్పోవాలని అనుకోరు. ముస్లిం వ్యాపారులు ఇక్కడ దుకాణాలు పెట్టుకోవద్దని తొలిసారిగా చెప్పారు. ఇప్పటి వరకు తెలిసిన చరిత్రలో ఏ పాలకులూ, వ్యాపార సంస్థలూ ఇలాంటి డిమాండ్ చేయలేదు. ముస్లిం వ్యాపారులు జాతరలో దుకాణాలు పెట్టుకోవద్దని ఆదేశించాలని అఖిల భారతీయ అఖారా పరిషత్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముందు డిమాండ్ చేసింది. బాగేశ్వర్ బాబా ధీరేంద్ర శాస్త్రితో సహా అనేక ఇతర మత పెద్దలు ఈ డిమాండ్‌కు మద్దతు పలికారు.ముస్లింలు హిందువులను తమ మక్కా-మదీనాలోకి ప్రవేశించడానికి అనుమతించనప్పుడు, మేము వారిని కుంభంలోకి ఎందుకు అనుమతించాలి అని కొందరు ఋషులు, బలమైన హిందువులు అంటున్నారు. అన్నింటిలో మొదటిది, మక్కా మదీనా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం విశ్వాస కేంద్రాలు. అది జాతర కాదు. మతోన్మాదులు తమ విశ్వాస కేంద్రాలలోకి ప్రవేశించడాన్ని నిషేధించడం ఆ నిర్దిష్ట సమాజం కోరిక. అనేక హిందూ దేవాలయాల్లోకి ముస్లింలు, క్రైస్తవుల ప్రవేశంపై నిషేధం ఉంది. భువనేశ్వర్‌లోని లింగరాజు ఆలయంలో ఇది స్పష్టంగా వ్రాయబడింది. ప్రధాని ఇందిరా గాంధీని కూడా పూరీ జగన్నాథ ఆలయంలోకి అనుమతించలేదు. కానీ కుంభమేళా అనేది పరస్పర సమావేశం. ప్రపంచం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు, కలుసుకుంటారు, మాట్లాడతారు. మతం గురించి చర్చిస్తారు.

# జగన్ అక్రమాస్తుల కేసులో బిగ్ టర్నింగ్

అమరావతి : ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుపై దాఖలైన పిటిషన్ పై ఇవాళ సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ పై కొత్తగా వచ్చిన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది.దీంతో ఈ పిటిషన్ కాస్తా మరో బెంచ్ విచారణకు రాబోతోంది. అలాగే ఇప్పటికే పలు మలుపులు తిరిగిన ఈ పిటిషన్ విచారణ ఇప్పుడు తాజాగా మరో టర్న్ తీసుకున్నట్లయింది.గతంలో వైసీపీ ఎంపీగా ఉన్న సమయంలో రఘురామకృష్ణంరాజు.. పార్టీ అధిష్టానంతో విభేదించారు. అనంతరం పార్టీ అధినేత జగన్ కు గతంలో అక్రమాస్తుల కేసులో ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని, అలాగే హైదరాబాద్ సీబీఐ కోర్టులో జరుగుతున్న విచారణను మరో రాష్ట్రానికి మార్చాలని రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై సుప్రీంకోర్టులోని సీజేఐ బెంచ్ లో విచారణ జరిగింది. అయితే తాజాగా సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ మారారు.అలాగే బెంచ్ లో ఉన్న న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ ఈ పిటిషన్లను విచారించలేనంటూ నాట్ బిఫోర్ మీ అన్నారు. దీంతో సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా అనివార్యంగా మరో బెంచ్ కు వీటిని మార్చాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో రఘురామరాజు దాఖలు చేసిన రెండు పిటిషన్లను జస్టిస్ అభయ్ ఓకా నేతృత్వంలోని మరో బెంచ్ కు సీజే బదిలీ చేశారు. అలాగే డిసెంబర్ వీటిపై విచారణ జరిగేలా రిజిస్ట్రీకి ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఈ పిటిషన్ల విచారణ డిసెంబర్ 2కు వాయిదా పడినట్లయింది.

## తిరుపతికి తియ్యటి వార్తను ప్రకటించిన నరేంద్రమోడీ



అమరావతి :ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మూడోసారి బాధ్యతలు చేపట్టారు. 2014లో తొలిసారి ప్రధానమంత్రి అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన రైల్వేలకు ఎనలేని ప్రాధాన్యాన్ని కల్పిస్తున్నారు.కాలక్రమంలో రైల్వేలోని సౌకర్యాలన్నీ మారుతూ వచ్చాయి. వస్తున్నాయి. ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలతో, భద్రతతో ప్రయాణాన్ని ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వ సంకల్పం. అందుకనుగుణంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అలాగే రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవసరమైతే అప్పటికప్పుడే ప్రత్యేక రైళ్లను కూడా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

**తిరుపతి నుంచి సికింద్రాబాద్ కు ప్రత్యేక రైలు**

ఈ క్రమంలోనే తిరుమలలో రేపు కైశిక ద్వాదశి ఉత్సవాలు జరుగుతుండటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. రైళ్లల్లో రద్దీ నెలకొంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తిరుపతి నుంచి సికింద్రాబాద్ కు ప్రత్యేక రైలును ప్రకటించారు. 13వ తేదీ రాత్రి 8.15 గంలకు తిరుపతి స్టేషన్ నుంచి బయలుదేరే ఈ రైలు తర్వాతరోజు ఉదయం 8.30 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్ కు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లె, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, రిజర్వేషన్ చేయించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

**అందుబాటులోకి వస్తున్న రైల్వే లైన్లు**

ఇటీవలే దక్షిణ మధ్య రైల్వే అధికారులు బెంగళూరు నుంచి బరౌనీ, దానాపూర్ కు నడిపిస్తున్న ప్రత్యేక రైళ్లను కూడా రాయలసీమ జిల్లాలమీదుగా నడిపిస్తున్నారు. గుంతకల్లు డివిజన్ లో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను అందుబాటులోకి తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు ప్రత్యామ్నాయ రైలు అందుబాటులోకి వచ్చినట్లు అవుతుంది. గూడూరు, విజయవాడ రైల్వే లైనుపై ఒత్తిడి తగ్గుతుంది. దీన్ని తట్టుకోవడానికి ఇప్పటికే గూడూరు నుంచి విజయవాడ మధ్య మూడో రైల్వే లైను నిర్మాణ పనులు ముమ్మ రంగా జరుగుతున్నాయి. అలాగే విశాఖపట్నం-విజయవాడ మధ్య కూడా మూడో రైల్వే లైను పనులు పూర్తికావొచ్చాయి. దీనివల్ల కొన్ని రైళ్లకు క్రాసింగ్ ఇచ్చేందుకు ఏ రైలు ఇకనుంచి ఏ స్టేషన్ లో గంటల తరబడి ఆగే పరిస్థితి ఉండదు.

## స్మిత సబర్వాల్ బదిలీ..!



అమరావతి : తెలంగాణలో భారీగా ఐఎఎస్ అధికారుల బదిలీలు చోటు చేసుకున్నాయి. మొత్తం 13 మందికి వేర్వేరు శాఖలు, విభాగాల్లో పోస్టింగులను ఇచ్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.స్మిత సబర్వాల్ సహా సీనియర్ ఐఎఎస్ అధికారులు ఈ జాబితాలో ఉన్నారు.రాష్ట్ర ఆర్థిక కమిషన్ సభ్య కార్యదర్శిగా ఉన్న స్మిత సబర్వాల్.. యువజన వ్యవహారాలు, పర్యాటకం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు బదిలీ అయ్యారు. ఆ శాఖ కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ఆర్థిక కమిషన్ సభ్య కార్యదర్శిగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించాల్సి ఉంటుంది. అక్కడ పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్లో ఉన్న ఎన్ శ్రీధర్ రిలీవ్ అయ్యారు.ఎక్సైజ్ కమిషనర్ ఈ శ్రీధర్ బదిలీ అయ్యారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా నియమితులు అయ్యారు. దేవాదాయ శాఖ కమిషనర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ రెండుచోట్ల ఉన్న బీ వెంకటేశం, జెండగె హనుమంత్ కొండిబా రిలీవ్ అయ్యారు.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న డాక్టర్ టీకే శ్రీదేవి రిలీవ్ అయ్యారు. గనుల శాఖ కార్యదర్శి కే సురేంద్ర మోహన్.. రవాణా శాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. అక్కడ ఎఫ్ఏసీగా ఉన్న కే ఇళంబర్తి రిలీవ్ అయ్యారు.వెయిటింగ్‌లో ఉన్న చెవ్వూరి హరికిరణ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి డీ కృష్ణ భాస్కర్ ట్రాన్స్‌కో సీఎండీగా బదిలీ అయ్యారు. అలాగే- ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో ఽ ో న ఎ ా ౧ ా లి ్ఐ ఉంటుందాయనకు.వెయిటింగ్‌లో ఉన్న జీ సృజన, చిట్టెం లక్ష్మిలకు ప్రభుత్వం పోస్టింగులు ఇచ్చింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌గా సృజన, ఆయుష్ డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మిలను అపాయింట్ చేసింది. కార్మిక శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య.. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా బదిలీ అయ్యారు. అక్కడున్న ఎఫ్ఏసీ ఏ దేవసేన రిలీవ్ అయ్యారు.కార్మిక, ఉపాధి కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్‌కు అదే శాఖ కమిషనర్‌గా అదనపు పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించింది. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్.. సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది.

## జాతీయ భద్రత సలహాదారుగా చైనా బద్ధ విరోధి




అమరావతి : అమెరికా కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్స వానికి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. మొన్నటి ఈ ఎన్నికల్లో ఆ దేశ 47వ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు డొనాల్డ్ ట్రంప్.వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అధ్యక్షుడిగా ట్రంప్, ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికలు వెలువడీ వెలువడంగానే కొత్త నియామకాలకు శ్రీకారం చుట్టారు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షించిన సుసీ విల్స్‌ను వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు. దీనికి సంబంధిం చిన ప్రతిపాదనలపై ఆయన సంతకం చేశారు. ఎన్నికల తరు వాత పెట్టిన తొలి సంతకం ఇదే.ఇప్పుడు తాజాగా మరో కీల కమైన నియామకంపై మరి సంతకం పెట్టారాయన. అమెరికా జాతీయ భద్రత సలహాదారుగా మైక్ వాల్ట్జ్‌ను నియమించారు. 50 ఏళ్ల మైక్ వాల్ట్జ్.. రిపబ్లికన్ పార్టీ రెప్రజెంటేటివ్. రాజకీయా ల్లోకి అడుగు పెట్టకముందు అమెరికన్ నేషనల్ గార్డ్ ఆర్మీ గ్రీన్ బెరెట్ కల్నల్‌గా పని చేశారు.చైనా అంటే ఏమాత్రం పడదు. అమెరికన్ రాజకీయాల్లో చైనా విమర్శకుడిగా గుర్తింపు పొందారంటే ఏ స్థాయిలో డ్రాగన్ కంట్రీని వ్యతిరేకిస్తోన్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనుసరిస్తోన్న విదేశాంగ విధానాలను బహిరంగంగా తప్పుపట్టారు.అలాంటి నాయకుడిని జాతీయ భద్రత సలహాదారు పదవికి ఎంపిక చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అమెరికా చట్టాల ప్రకారం ఎన్ఎస్ఏ అపాయింట్‌మెంట్‌కు ఆ దేశ సెనెట్ ఆమోదం అవసరం లేదు. దీనితో మైక్ వాల్ట్జ్ జాతీయ భద్రత సలహదారుగా బాధ్యతలను స్వీకరించడం లాంఛనప్రాయమే. మొన్నటి ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ కోసం విస్తృతంగా ర్యాలీలను నిర్వహించిన నాయకుల్లో ఆయనా ఒకరు. స్వదేశానికి అనుకూలంగా విదేశాంగ విధానాలను రూపొందించడం, దాన్ని యధాతథంగా అమలు చేయగల సామర్థ్యం ఒక్క ట్రంప్‌కే ఉందంటూ ప్రచారం చేశారు. 2021లో ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికన్ బలగాలను ఉపసంహరించుకోవడాన్ని బాహటంగా తప్పుపట్టారు.చైనాకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే జో బైడోన్ ఈ నిర్ణయం తీసుకున్నారంటూ మైక్ వాల్ట్జ్ విమర్శించారు. రష్యాతో యుద్ధ సాగిస్తోన్న ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు ఇవ్వడాన్ని కూడా విమర్శించారు. ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధ సామాగ్రిని అప్పగించడం, డాలర్ల కొద్దీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం వల్ల తమ ఖజానా ఖాళీ అవుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

## వర్రా రవీంద్ర రెడ్డికి రిమాండ్: కోర్టులో షాకింగ్ స్టేట్‌మెంట్



అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్ర రెడ్డి రిమాండ్ అయ్యారు. ఆయనను 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఆదేశాలను జారీ చేసింది.దీనితో పోలీసులు ఆయనను కడప సెంట్రల్ జైలుకు తరలించారు.చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే కారణంతో వర్రా రవీంద్ర రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరు సోషల్ మీడియా కార్యకర్తలు సుబ్బారెడ్డి, ఉదయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.ఈ సందర్భంగా వర్రా రవీంద్ర రెడ్డిని 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు మెజిస్ట్రేట్. మిగిలిన ఇద్దరు సుబ్బారెడ్డి, ఉదయ్‌కు 41 ఏ కింద నోటీసులను ఇచ్చి విడుదల చేయాలని చెప్పారు. రిమాండ్‌లోకి తీసుకున్న తరువాత తొలు వర్రా రవీంద్ర రెడ్డిని పోలీసులు కడప రిమ్స్‌లో వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం కడప సెంట్రల్ జైలుకు తరలించారు.వర్రా రవీంద్ర రెడ్డి స్టేట్‌మెంట్‌ను మెజిస్ట్రేట్ రికార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక అంశాలను బయటపెట్టినట్లు న్యాయవాది వెల్లడించారు. పోలీసులు తనను కొట్టారని, గాయపరిచారని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చెప్పారు. అరికాళ్లపై కొట్టారని, తొడలపై నిల్చొని కాళ్లతో తొక్కారని మెజిస్ట్రేట్‌కు వివరించినట్లు న్యాయవాది పేర్కొన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ, చెల్లెలు, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, హత్యకు గురైన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీతపై పోస్టులు పెట్టినట్లు అంగీకరించాలని పోలీసులు తీవ్ర ఒత్తిడి చేసినట్లు వర్రా రవీంద్రా రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చారని చెప్పారు.ఈ పోస్టుల వెనుక వైసీపీకి చెందిన కడప లోక్‌సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి ఉన్నారని చెప్పాలంటూ తనను వేధింపులకు గురి చేశారని చెప్పాలంటూ వర్రాను ఒత్తిడి చేశారని అన్నారు. ఒకవేళ ఒప్పుకోకపోతే కుటుంబంలోని మహిళలపై వేధింపులు ఉంటాయని బెదిరించినట్లు చెప్పారు. ఆయన స్టేట్‌మెంట్‌ను మెజిస్ట్రేట్ రికార్డ్ చేశారని పేర్కొన్నారు.

## తిరుమలలో అత్యంత అరుదైన ఉత్సవం- చూడాలంటే మళ్లీ ఏడాది ఆగాల్సిందే



అమరావతి : వరుస సెలవులు, దీపావళి పండగ సీజన్ నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం నాడు 82,558 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నా రు.వారిలో 26,415 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.45 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 10 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో వేచివున్న భక్తులకు శ్రీవారి సేవకులు అల్పాహారం, మంచినీరు, పాలు అందజేశారు.బుధవారం కైశిక ద్వాదశి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని ఘనంగా నిర్వహించనుంది టీటీడీ. ఈ సందర్భంగా ఉగ్ర శ్రీనివాసమూర్తి తిరుమాడ వీధుల్లో ఊరేగనున్నారు. శ్రీదేవి భూదేవి సమేతుడై భక్తులను కరుణిస్తారు.ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే ఉగ్ర శ్రీనివాసమూర్తిని ఊరేగించడం ఆనవాయితీగా వస్తోంది. ఉగ్ర శ్రీనివాసుడిని వేంకటతురైవార్, స్నపనబేరంగా కొలుస్తారు భక్తులు. సూర్యోదయానికి ముందే తిరుమాడ వీధుల్లో ఊరేగిస్తారు. సూర్యోద యానికి ముందే ఈ ఊరేగింపును ముగించడానికి కారణాలు లేకపోలేదు.14వ శతాబ్దంలో ఊరేగింపును నిర్వహిస్తోన్న సమయంలో సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భారీ అగ్ని ప్రమాదం సంభవిం చింది. అప్పటి నుంచి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తూ వస్తోన్నారు. కైశిక ద్వాదశి నాడు ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు .అనంతరం ఆలయం లోపల తెల్లవారుజ ాముున 6 నుంచి ఉదయం 7: 30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని ఘనంగా నిర్వహి స్తారు. పురాణ పారాయణం చేస్తారు. దీనితో సాలకట్ల కైశిక ద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది. కైశిక ద్వాదశికి ప్రబోధ నోత్సవం, ఉత్థానద్వాదశి అని కూడా పిలుస్తారు. శ్రీమహా విష్ణువును మేల్కొలిపే పర్వదినమే కైశిక ద్వాదశి. శ్రీమహావిష్ణువు ఆషాఢ శు క్ల ఏకాదశి నాడు గాఢ నిద్రలోకి వెళ్తారు. కైశిక ద్వాదశినాడు ఆయనను మేల్కొల్పడం ఆనవాయితీ. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు కొలువుదీరిన తిరుమలలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ఏటేటా టీటీడీ ఘనంగా నిర్వహిస్తోంది.

# 'Why are Hindus always soft targets': Vivek Ramaswamy's response sparks debate



A recent debate between Republican candidate Vivek Ramaswamy and a U.S. citizen, in which the latter called Hinduism an "evil, idolatrous religion," has garnered attention. Ramaswamy's measured response, even to such provocative statements, has highlighted the inherent tolerance and resilience within Hinduism. The incident has raised questions about the potential repercussions if similar comments were directed at other religions.

Evangelical Groups in the US Have a History of Denouncing Hinduism

Certain evangelical groups in the US have a long-standing tendency to denounce non-Abrahamic religions, particularly Hinduism, labelling them as "idolatrous" and incompatible with American values. Hindus, both in India and abroad, have rarely reacted with the same level of outrage as often seen when Christianity or Islam are similarly targeted.This situation underscores the deep-rooted tolerance embedded within Hindu philosophy. Instead of escalating the debate or seeking legal remedies, Ramaswamy calmly defended his faith.


Such Remarks Against Christianity in India Would Cause Uproar

The video of the debate has gone viral on social media, with the US citizen facing criticism for his remarks against Hinduism. Critics have pointed out that if such a public denouncement of Christianity were made in India, the reaction would likely be far more intense. Accusations of "Hindutva" promoting religious intolerance would be widespread in Indian media, and international media would be eager to portray India as intolerant. Public interest litigations would be filed.This reveals how quickly Christian groups can mobilize when their faith is targeted. There's a stark difference in how religious tolerance is perceived and practised across different societies. Hinduism, with its pluralistic ethos and deep-seated belief in "Sarva Dharma Sambhava" (respect for all religions), generally accepts criticism.This contrasts sharply with the West, where criticism or mockery of Christianity often faces legal action and public outcry. The real question then becomes: who is truly tolerant in today's world? The incident with Ramaswamy serves as a reminder that Hinduism, despite facing targeted attacks, remains a beacon of religious tolerance in an increasingly polarized world driven by identity politics.

## On last day, DY Chandrachud grants relief to parents seeking euthanasia for son

The parents of 30-year-old Harish Rana, who has been in a vegetative state for over 13 years following a severe head injury, have received long-awaited relief after the intervention offormer Chief Justice of India (CJI) DY ChandrachudOverwhelmed by the financial burden of their son's continued medical care, the parents had petitioned the Supreme Court for passive euthanasia, seeking the right to withdraw his life-support measures. Passive euthanasia involves withholding artificial life support to allow a natural death, without active intervention.On his last working day, DY Chandrachud intervened, directed the Uttar Pradesh government to find out ways to cover the ongoing medical expenses for Rana's care, since his parents weren't in a position to take care of their son.The parents, Ashok Rana, 62, and Nirmala Devi, 55, have struggled financially to care for their son, who suffered a severe head injury and quadriplegia after falling from a fourth-floor window while studying in Mohali.In his last hearing, Chandrachud reviewed a status report from the Centre, which outlined comprehensive care measures. According to the report, the Uttar Pradesh government has committed to providing home care, with a physiotherapist and dietician scheduled to visit regularly, along with an on-call medical officer and nursing support.Additionally, all essential medications and medical supplies will be provided by the state at no cost. Should home care prove unsuitable, arrangements will be made to transfer Rana to the district hospital in Noida for more structured medical support.Advocate Manish, representing Ashok Rana and Nirmala Devi, informed the bench that the family has accepted the government's care plan and will now take back its plea for passive euthanasia.Previously, the Delhi High Court had ruled against active euthanasia, emphasising that Rana, while in a vegetative state, was not dependent on mechanical life support and could sustain himself without external devices.Justice Subramonium Prasad referenced the Supreme Court's 2018 ruling on euthanasia, which permitted passive euthanasia under certain conditions but held that active euthanasia remains legally impermissible in India."No one, including a physician, is permitted to cause the death of another person by administering any lethal drug, even if the objective is to relieve pain and suffering," the High Court had said.In 2018, the Supreme Court's landmark judgment on euthanasia clarified that while individuals have the right to refuse life-saving treatment, the concept of passive euthanasia applies only when patients or their families choose to withdraw life-support measures without active intervention.

## Semiconductor Industry in India To Create 1 Million Jobs by 2026: Report



New Delhi, November 11: Even as India aims to become the semiconductor manufacturing hub, the industry is projected to generate a demand for one million jobs spanning across varied sectors by 2026, according to a report.The demand includes categories, such as chip semiconductor fabrication which aims to create 300,000 jobs, while ATMP (Assembly, Testing, Marking, and Packaging) is expected to create around 200,000 roles. In addition, chip design, software development, system circuits, and manufacturing supply chain management are also expected to be open.To build a robust semiconductor talent pipeline by 2026, India needs a skilled workforce spanning roles like engineers, operators, technicians, and specialists in quality control, procurement, and materials engineering, stated the report by NLB Services."India recognises the significance of cultivating world-class talent to foster a strong semiconductor ecosystem, understanding that high-quality education forms the bedrock of this endeavour," NLB Services CEO Sachin Alug said. He said reskilling and upskilling are crucial to creating a talent pipeline. Further, the upskilling of 500,000 talents every year is also needed. India's semiconductor market size was valued at $29.84 billion in FY2023. It is projected to reach $79.20 billion by FY2031, with a compound annual growth rate (CAGR) of 13.55 per cent. While the government devised various initiatives and allocated a significant budget to boost the semiconductor industry, private companies also showed interest in investing in building the sector. The report noted that workforce development programmes and skill training will prove pivotal in addressing the talent deficit. This includes real hands-on training for students via internships, Alug said. "Overall, in the next 2-3 years, we expect the investment in skilling and re-skilling to go up by 25 per cent," Alug said.

# a plane, train and boat ride ends in early morning rescue op on faraway Ganga island




Joint police team with the two suspects arrested and rescued abductee (wearing white cap) on the bank of river Ganga on the riverine island on Jharkhand West Bengal border.It had all the drama of a Bollywood thriller. A 54-year-old landlord from Pune was kidnapped by his tenant who demanded a ransom of Rs 1 crore from his family. Interestingly, the abductee was first flown to Kolkata, then taken to a remote island on the Ganga near the Jharkhand-West Bengal border by a train, a car and even a boat.In a bold and coordinated rescue operation involving officers from Pimpri Chinchwad and the Jharkhand police, investigators launched a dramatic boat-based intervention, successfully rescuing the man.The victim in the case is a well-to-do landlord near Hinjewadi who mainly earns his living by renting close to 40 small flats to workers and small business owners, most of whom are migrants. On October 18 this year, his son approached the Pimpri Chinchwad police saying that the man had not been home since the day before. He also informed them about a call demanding a ransom of Rs 1 crore. The caller threatened to kill his father if money was not paid or if the family approached the police.

**Tenant turns kidnapper**

A joint team of Anti-Extortion Cell and Industrial Grievance Cell of the Pimpri Chinchwad police was formed and a rescue operation was launched. Initial investigation and technical leads revealed the role of a tender coconut seller, Rejaul Karim, who hails from Malda district of West Bengal.Karim, who had rented a flat from the victim, asked the man to accompany him on a fake pretext before revealing that he was being kidnapped. "We now know Karim took the victim to Kolkata by air on October 17 on the pretext of taking him to his native village and paying respects to the Ganga River. But once they landed in Kolkata, he told the man that he had been kidnapped. Karim took him to Malda by train, then they travelled by car and finally by boat to an island on the Ganga in Rajmahal district of Jharkhand, where other suspects were waiting for them. Probe revealed that Karim's wife is from that area, so he picked his accomplices from there," said an officer who is part of the ongoing probe in the case.Soon, unit commanders from Pimpri Chinchwad police and Rajmahal police got in touch with each other. With the help of a local police unit, the location where the victim was held captive was found, based on technical leads, including cell phone locations. Meanwhile, the kidnapped man's son was getting calls from Karim, threatening him to keep the money ready and informing that the time and location of the drop would be communicated soon. Police teams kept tab on the calls and guided the abductee's family, an officer said.In the early hours of October 19, senior officers from Pimpri Chinchwad and Rajmahal district police launched their joint operation. The team travelled on boats, navigating swamps, and at times travelled on foot to reach the location. In a raid conducted on the riverine island around 5 am, the landlord was rescued and two of the suspects were arrested. The abductee was found to be unharmed.However, the prime suspect Karim and two others - identified as Nasim Manirul Haque, 20, of Malda and Lallu Rustam Shaikh, 45, of Sahibganj in Jharkhand - managed to flee, taking advantage of the dark and difficult terrain. A separate team of the Pimpri Chinchwad police arrested one more suspect, Sajim Karim Bablu Shaikh, 20, a resident of Malda who was living in Thane. Sajim was in contact with the prime suspect and was slated to pick up the ransom amount."Our probe suggests that Rejaul Karim is an accused in a case of murder in Malda district from 2013. His trial is currently pending and he has been out on bail. We have reasons to believe that he planned the kidnapping thinking that he could gain the abductee's trust easily after having taken a flat on rent from him. He also could have thought that the abductee's family was in a position to pay the huge ransom. Our search for Karim and his other accomplices is currently on. We are working on some concrete leads," said an officer from Pimpri Chinchwad police's crime branch.

# Another Muslim country follows the footsteps of Maldives, deals with China as soon as power changes



The closeness between China and Indonesia has started increasing again. Indone sia's new President Prabowo Subianto reached China on his first foreign tour as soon as he took power.During this, a deal of 10 billion dollars was signed between the two countries on Sunday. Earlier, Maldives President Moham mad Muizzu also reached China for his first foreign tour after taking oath, but he realized the importance of India when he did not get any special help from China.Talking about China and Indonesia, Beijing is the biggest trade partner of this country with the largest Muslim population. According to reports, China has also invested about 7 billion dollars in Indonesia. Indonesia, located in the Indo-Pacific region, is strategically very important for both India and China, which is why Chi na started trying to bring Indo nesia to its side as soon as the change of power took place.

**Indonesian President's first foreign visit**

In fact, as soon as the change of power took place in Indonesia, China started getting closer to President Prabo wo Su bianto. The first name to congratulate Prabo wo was that of Chi nese Presi dent Xi Jinp ing. Jinp ing had emphasized strengthening strategic relations with Indon esia. After which President Prabowo Subianto arrived on a two-day visit to Beijing.

**Emphasis on strengthening relations with China**

In a meeting with Chinese President Xi Jinping, both leaders stressed further strengthening mutual relations. According to a joint statement by the two heads of state, next year there will be a joint meeting of foreign and defense ministers for the first time between China and Indonesia.

**Billion-dollar deal with China**

At the end of his visit, President Prabowo wrote on the social media platform X that, "Indonesia and China are committed to strengthening mutual friendship and promoting the prosperity of both countries." Before leaving Beijing for Washington, Subianto chaired a meeting between the Indonesian Chamber of Commerce and Industry and Chinese corporations. During this, he signed agreements worth billions of dollars between the two countries in many areas including renewable energy, health, and food security.According to state news agency Antara, President Subianto said at the Indonesia-China Business Forum meeting, "China's strong business share in Asia is an important element of the close cooperation between the two countries. I have met Chinese President Xi Jinping and the Prime Minister, in which we have agreed to take this cooperation forward between the two countries."

**After China, eyes on America!**

He said that in this modern time, we should set an example that the path to peace and prosperity is cooperation and not opposition to each other. According to reports, the most important priorities of the new President of Indonesia are economy and defense matters, due to which his overseas tour includes the two biggest economies China and America.Indonesian political researcher Dr. Ahmad Rizki Mardhatillah Omar says that 'Prabowo is trying to maintain a balance between these two areas. On the one hand, he wants to strengthen China's trade and investment, while on the other hand, he is trying to improve defense relations with America for defense modernization.'Prabowo has reached the US after completing his Beijing visit. After this, he will go to South America for the APEC and G20 summits, after which he will visit Britain and the Middle East.

# 11 Kuki militants killed in Manipur after attacking Army camp, 1 jawan injured

At least 11 Kuki militants were gunned down in Manipur's Jiribam on Monday after they attacked a CRPF camp around 3.30 pm, sources said.Following the attack on the camp, the CRPF retaliated and eliminated 10 Kuki militants and also recovered several weapons from their possession, sources further added.A CRPF jawan was critically injured in the incident and is currently receiving treatment. Earlier in the day, the Kuki militants had attacked the Borobekra Police Station, prompting retaliatory fire by the police.The Kuki-Zo Council called for a total shutdown in the hill areas of the state from 5 am to 6 pm on Tuesday, news agency PTI reported.The armed militants also set fire to three-four abandoned houses belonging to the Meitei community in Jakuradhor.A jawan from the 4th Mahar Regiment suffered a minor bullet injury while engaging in a gunfight with suspected militants at the Sanasabi paddy fields in Imphal East district on Sunday as the violence in Manipur continued for the third day.The confrontation began around 10 am on Sunday, when suspected Kuki militants attacked farmers harvesting paddy in the Meitei-inhabited areas of Sanasabi Loukol and nearby Thamnapokpi village.

# Martyred soldier's body arrives in Mandi



A pall of gloom descended on Barnog village in Mandi district today as the mortal remains of Naib Subedar Rakesh Ku mar, martyred in an encounter with terrorists in Kishtwar, Jam mu and Kashmir on Sunday, were brought home.His body was flown to Kangni helipad in Mandi from Jammu and Kashmir and later taken to the Medical College, Mandi. The final rites will be held on Tuesday.Niab Subedar Rakesh Kumar, a resident of Barnog village in Chhamyar panchayat, was a brave soldier who laid down his life in the line of duty. He is survived by his wife, mother, daughter and a son. His family, still in shock, had last seen him during the Diwali festival and his untimely death has left them inconsolable.Chief Minister Sukhvinder Sukhu and Deputy Chief Minister Mukesh Agnihotri expressed their profound grief over his martyrdom. Sukhu paid tribute to the fallen soldier, stating that the nation would forever honour the ultimate sacrifice made by Rakesh Kumar. He offered his heartfelt condolences to the grieving family and prayed for the peace of the departed soul.Agnihotri also mourned the loss, emphasising that both the nation and state would remain indebted to the martyr's bravery and selfless sacrifice. He prayed for strength for the bereaved family to cope with the irreparable loss.Leader of Opposition Jai Ram Thakur also condoled the death of the martyr.

# Woman trapped under truck screams for help, rescued by Union Minister with aid of locals

Telangana News: In a dramatic turn of events, a woman from Manakondur, identified as Divyasri, narrowly escaped death after getting trapped under a truck near the outskirts of Singapur, Huzurabad.The incident occurred when the driver failed to notice her, and her desperate screams were the only thing that led him to stop the truck. The quick thinking and coordination of the locals, along with the intervention of Union Minister Bandi Sanjay, ensured her survival.

**The Terrifying Incident**

Divyasri, while traveling, was involved in a horrific accident when she got caught under a truck. The driver was unaware of the situation until her cries for help prompted him to stop the vehicle. Realizing the gravity of the situation, bystanders immediately rushed to assist her, but the complexity of the situation demanded urgent and precise



action to free her.

Union Minister Bandi Sanjay Comes to the Rescue

As fate would have it, Union Minister Bandi Sanjay was traveling through the area on his way to Mulugu when he heard about the incident. Upon learning of the woman's plight, he promptly stopped and offered his assistance. Demonstrating remarkable composure and concern, the minister immediately called for the necessary tools, including jacks and cutters, to lift the truck and safely extricate Divyasri from underneath.In a heart-wrenching moment, the locals had to cut her hair to free her from the entangled position under the truck. Sanjay worked closely with the people of the community, coordinating their efforts to ensure the woman's quick rescue.


Divyasri's Health and Medical AssistanceOnce safely freed, Divyasri was rushed to Lifeline Private Hospital in Karimnagar for immediate medical attention. The severity of her injuries is still under assessment, but reports indicate that her quick rescue likely saved her life. The community's response, along with the intervention of Union Minister Bandi Sanjay, ensured that she received prompt care and attention.This close call highlights the importance of community support and swift response in times of crisis. The combined efforts of the locals, along with Union Minister Bandi Sanjay's timely intervention, ensured that Divyasri's life was saved despite the terrifying circumstances.

# Kolkata doctor rape case trial: Main accused Sanjay Roy claims 'ex-commissioner ...'



The trial in the rape and murder case of a doctor commenced in a Kolkata court on Monday, three months after the medic's body was found inside the state-run RG Kar Medical College and Hospital here.The proceedings were held in-camera at the court of additional district and sessions judge Anirban Das. Prime accused Sanjay Roy was present in the court.The father of the victim was also present as a witness, police sources said.Roy was brought to the court in the afternoon and the proceedings are being held closed door.The prime accused, while coming out of the court, again claimed that he has been framed by the administration and he was not guilty."They did not let me speak even today. I've done nothing and have been framed," Roy told reporters while being whisked away.Roy later alleged outside the court that he was framed by senior police officers including former city police commissioner Vineet Goyal.On November 4, when charges were framed against him, he claimed that he is innocent.Roy has been booked under Section 64 of the Bharatiya Nyay Sanhita (rape), Section 66 (punishment for causing death or resulting in a persistent vegetative state) and 103 (punishment for murder).Roy was arrested by the Kolkata Police on August 10, a day after the on-duty woman doctor's body was found inside the seminar room of the RG Kar hospital.Later, the CBI took up the investigation into the case on a Calcutta High Court order.The incident sparked an outrage nationwide.







# పాకిస్థాన్ ఎందుకు రావట్లేదని ప్రశ్నించిన అభిమాని.. సూర్యకుమార్ సమాధానమిదే



ప్రస్తుతం క్రీడావర్గాల్లో ఛాంపియన్స్ ట్రోఫీ అంశం చర్చనీయాంశంగా మారింది. ఆతిథ్య హక్కులను దక్కించుకున్న పాకిస్థాన్ టోర్నీ నిర్వహణకు ఏర్పాట్లలో నిమగ్నమైంది.అయితే, టోర్నమెంట్‌ను పాక్ నిర్వహిస్తే తమ జట్టును అక్కడికి పంపబోమని బీసీసీఐ ఐసీసీకి తేల్చిచెప్పింది. ఆటగాళ్ల భద్రతను దృష్టిలోఉంచుకొని చాలా ఏళ్లుగా టీమ్ ఇండియా పాక్ పర్యటనకు వెళ్లట్లేదు. భారత్ తన వైఖరిని స్ఫష్టంచేయడంతో టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో జరపాలని ఐసీసీ.. పాక్ క్రికెట్ బోర్డును కోరింది. హైబ్రిడ్ విధానంలో భారత్ మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహించాలనే ప్రతిపాదనను ఐసీసీ.. పీసీబీ ముందుంచినట్లు సమాచారం. హైబ్రిడ్ మోడల్‌లో జరిగినా ఆతిథ్య ఫీజును పూర్తిగా చెల్లిస్తామని ఐసీసీ చెప్పినట్లు తెలుస్తోంది. పాక్ మాత్రం అందుకు నిరాకరిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ వ్యవహారం గురించి టీ20 సిరీస్ కోసం సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న సూర్యకుమార్ యాదవ్ కు ఓ ప్రశ్న ఎదురైంది.సూర్యకుమార్ యాదవ్, రింకుసింగ్ తదితర ఆటగాళ్లతో కలిసి బయటకు వెళ్లాడు. ఈక్రమంలో పాక్‌కు చెందిన ఓ అభిమాని ఛాంపియన్స్ ట్రోఫీ అంశాన్ని ప్రస్తావిస్తూ "మీరు పాకిస్థాన్‌కు ఎందుకు రావడం లేదో చెప్పండి" అని సూర్యకుమార్‌ను ప్రశ్నించాడు. దానికి సూర్య.. "బ్రదర్.. ఈ విషయం ఆటగాళ్ల చేతుల్లో లేదు" అని సమాధానమిచ్చాడు. దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20 సిరీస్‌ల్లో ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు జరగ్గా ఇరుజట్లు చెరో మ్యాచ్‌లో నెగ్గాయి. మూడో మ్యాచ్‌బుధవారం(నవంబర్ 13) సెంచురియన్ వేదికగా జరగనుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ దూరం? దక్షిణాఫ్రికాలో టోర్నీ!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కులను పాకిస్థాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మ్యాచ్‌ల నిర్వహణకు మూడు స్టేడియాల్లో ఆధునికీకరణ పనులు చేపడుతోంది. అయితే, పాకిస్థాన్‌కు వెళ్లి టోర్నీలో ఆడేందుకు భారత జట్టు సిద్ధంగా లేదు. టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తేనే పాల్గొంటామని భారత్ ఐసీసీకి తేల్చి చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహించాలని పాక్ క్రికెట్ బోర్డు ని ఐసీసీ కోరింది. కానీ, ఈ ప్రతిపాదనకు పీసీబీ అంగీకరించలేదట. తమ ఆతిథ్య హక్కులను తగ్గిస్తే ఏకంగా టోర్నీని వీడాలని పాక్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య వివాదాలు పరిష్కారమయ్యే వరకు.. భారత్‌లో జరిగే మరే ఇతర ఐసీసీ ఈవెంట్లలోనూ పాల్గొనకూడదని పాక్ భావిస్తోందట. 2036 ఒలింపిక్స్ నిర్వహణకు తమ ఆసక్తిని తెలియజేస్తూ ఐఓసీ భవిష్యత్ ఆతిథ్య కమిషన్‌కు భారత్ లేఖ ఇచ్చింది. అయితే పాకిస్థాన్ ఇందుకు వ్యతిరేకంగా లాబీయింగ్ చేయాలనుకుంటుందని పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.ఒకవేళ పీసీబీ ఇలాగే మొండిగా వ్యవహరించి హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించకపోతే టోర్నీ మొత్తాన్ని సౌతాఫ్రికాలో నిర్వహించే అవకాశమున్నట్లు సమాచారం. "ప్రస్తుతం హైబ్రిడ్ మోడల్ విధానంలో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించడంపై ఎలాంటి చర్చలు జరగలేదు. మొత్తం పరిస్థితిని పీసీబీ అంచనా వేస్తోంది. తదుపరి ఏం చేయాలనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ వ్యవహరంపై పాక్ ప్రభుత్వం, బోర్డు చర్చలు జరుపుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బోర్డు పనిచేస్తుంది" అని పీసీబీ అధికారి ఒకరు తెలిపారు.'

అలా జరిగితే పాక్‌కు రెండు పాయింట్లు కేటాయించాలి'

హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరిగి భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటే పాక్‌కు రెండు పాయింట్లు కేటాయించాలని ఆ దేశ మాజీ క్రికెటర్ బసిత్ అలీ డిమాండ్ చేశాడు. 1996 ప్రపంచకప్‌లో భద్రతా కారణాల దృష్ట్యా వెస్టిండీస్, ఆస్ట్రేలియా తమ మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడటానికి నిరాకరించాయి. దీంతో శ్రీలంకకు నాలుగు పాయింట్లు కేటాయించిన విషయాన్ని బసిత్ అలీ గుర్తు చేశాడు. "1996 ప్రపంచకప్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా శ్రీలంకకు వెళ్లలేదు. దీంతో లంకకు నాలుగు పాయింట్లు ఇచ్చిన విషయం గుర్తుందా? భారత్, పాకిస్థాన్‌లను వేర్వేరు గ్రూప్‌లలో ఉంచడానికి ప్రయత్నిస్తే ఐసీసీ తిరస్కరిస్తుంది. పాకిస్థాన్, భారత్ ఎప్పుడూ ఒకే గ్రూప్‌లో ఉంటాయి. ఎందుకంటే డబ్బు కోసం. టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరిగితే టీమ్‌ఇండియా పాకిస్థాన్‌కు రాదు. కాబట్టి.. పాకిస్థాన్‌కు కూడా రెండు పాయింట్లు ఇవ్వాల్సిందే. గతంలోనూ అదే జరిగింది. ఇప్పుడు అదే చేయండి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం విషయంలో పాకిస్థాన్ కఠినంగా ఉండాలి. టోర్నీ పాక్‌లో జరిగేలా పట్టుబట్టాలి. టోర్నమెంట్‌ను వేరే దేశంలో నిర్వహిస్తే పాక్ ఆడకూడదు. అలా చేస్తే పాకిస్థాన్‌పై నిషేధం విధించాలని కొందరు అంటున్నారు. దమ్ముంటే ఆ పని చేయండి. మీకు నిద్ర కూడా పట్టదు" అని బసిత్ అలీ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు.

# అఖిల్.. హిట్టు కోసం మళ్ళీ ఆ రూట్లోనే..




అక్కినేని యువ హీరో అఖిల్ హీరోగా ఇప్పటి వరకు ఐదు సినిమాలు చేశాడు. వీటిలో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' మాత్రం కమర్షియల్ సక్సెస్ అందుకుంది. మొదటి చిత్రం 'అఖిల్' డిజాస్టర్ అయ్యింది. రెండో మూవీ 'హలో' కూడా పరవాలేదు అనిపించినా కూడా బాక్సాఫీస్ వద్ద పెద్దగా మెప్పించలేదు. మూడో చిత్రంగా వచ్చిన 'మిస్టర్ మజ్ను' యావరేజ్ టాక్ సొంతం చేసుకుంది. నాలుగో చిత్రంగా 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' వచ్చి హిట్ అయ్యింది.తరువాత సురేందర్ రెడ్డి దర్శకత్వంలో చేసిన 'ఏజెంట్' మూవీ అఖిల్ కెరియర్ లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. దీని తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న అఖిల్ యూవీ క్రియేషన్స్ అనిల్ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని గుసగుసలు వినిపించాయి. ఏకంగా 100 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కుతోందని టాక్ వినిపించింది. అయితే ఇప్పటి వరకు ఈ సినిమాపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఇదిలా ఉంటే అఖిల్ ఇప్పుడు తన హోమ్ బ్యానర్ లో ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. 'వినరో భాగ్యము విష్ణు కథ' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన మురళీ కిషోర్ అబ్బూరుతో ఈ మూవీ చేయబోతున్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేసి పోస్ట్ ప్రొడక్షన్ స్టార్ట్ చేశారని తెలుస్తోంది. రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ జోనర్ లో లవ్ స్టోరీగా ఈ చిత్ర కథ ఉండబోతోందంట.రెగ్యులర్ ఫ్యాక్షన్ ఎలిమెంట్స్ ఈ చిత్రంలో ఉండవని సమాచారం. సరికొత్త పాయింట్ తో కథని చెప్పబోతున్నారంట. త్వరలో ఈ సినిమాకి సంబంధించిన ప్రకటన వస్తుందని అనుకుంటున్నారు. అఖిల్ తన హోమ్ బ్యానర్ లో చివరిగా హలో మూవీ చేశారు. దీని తర్వాత ఇప్పుడు మురళీ కిషోర్ తో మూవీ సెట్స్ పైకి వెళ్లబోతోంది. మొదటి సినిమాని యాక్షన్ జోనర్ లో చేసి ఫెయిల్యూర్ అందుకున్న అఖిల్ తరువాత లవ్ స్టోరీస్ తోనే మూవీస్ చేశాడు.మరల 'ఏజెంట్' తో మరోసారి యాక్షన్ ట్రై చేసిన వర్క్ అవుట్ కాకపోవడంతో యూటర్న్ తీసుకొని ప్రేమకథని ముందుగా ఫినిష్ చేయాలని డిసైడ్ అయ్యాడంట. ఈ సినిమా తర్వాత యూవీ క్రియేషన్స్ లో కమిట్ అయిన యాక్షన్ మూవీ చేసే అవకాశం ఉందని అనుకుంటున్నారు. మరి ఈ సినిమాతో అయిన అఖిల్ కి ఆశించిన స్థాయిలో సక్సెస్ వస్తుందా అనేది వేచి చూడాలి.

# భైరవం.. పంచెకట్టులో మంచు మనోజ్ మాస్ అవతార్!



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కెరీర్ ప్రారంభం నుంచీ విభిన్నమైన స్క్రిప్ట్స్ సెలెక్ట్ చేసుకుంటూ, ఏదైనా కొత్త ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తూ వస్తున్నారు. తన సినిమాల పట్ల ఎంతో కమిట్మెంట్, డెడికేషన్ కలిగి ఉండే యువ హీరో.. ఇండస్ట్రీలో తనకంటూ ఓ యునిక్ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. నటుడిగానే కాకుండా, హోస్టుగానూ ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు. అయితే 2017లో వచ్చిన 'ఒక్కడు మిగిలాడు' తర్వాత మళ్ళీ హీరోగా బిగ్ స్క్రీన్ మీద కనిపించలేదు. దాదాపు ఏడేళ్ల గ్యాప్ అనంతరం వరుస సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా ముందుగా "భైరవం" అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.మనోజ్ మంచు, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న చిత్రం "భైరవం". విలక్షణ దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న ఈ సినిమాని ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ల ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేయగా.. వాటికి ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభించింది. ఈ క్రమంలో తాజాగా మనోజ్ మంచు ఫస్ట్ లుక్ ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఆవిష్కరించారు. పోస్టర్ చూస్తుంటే, గతంలో ఆయన పోషించిన పాత్రలకు పూర్తి భిన్నమైన క్యారక్టర్ లో కనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.'భైరవం' మాస్ వరల్డ్ లో గజపతి వర్మ అనే పవర్ ఫుల్ పాత్రలో మంచు మనోజ్ నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో మనోజ్ టెర్రిఫిక్ గా, రగ్గుడ్ అవతార్‌లో కనిపిస్తున్నాడు. బ్లాక్ అండ్ బ్లాక్ దుస్తుల్లో పంచెను పైకి కట్టుకొని, వర్షంలో తడుస్తూ ఇంటెన్స్ గా చూస్తూ నడుచుకుంటూ వస్తున్నాడు. బ్యాగ్రౌండ్ లో ఒక కారు, గొడుగులు పట్టుకొని నిలబడి ఉన్న ఉన్న జనాలను మనం గమనించవచ్చు. మునుపెన్నడూ చూడని రా అండ్ మాస్ లుక్ లో మనోజ్ ఆకట్టుకున్నాడు. ఇది కచ్చితంగా మనోజ్ కి ఇది మంచి కంబ్యాక్ మూవీ అవుతుందని పోస్టర్ ని బట్టే చెప్పొచ్చని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ లను టెంపుల్ బ్యాక్ డ్రాప్ లో అగ్ని జ్వాలల మధ్య చూపించారు. కానీ ఇక్కడ మనోజ్ మంచు ను మాత్రం వర్షం నేపథ్యంలో బ్లాక్ థీమ్ లో చూపించడం క్యూరియాసిటీని రేకెత్తిస్తోంది. ముగ్గురు హీరోలతో విజయ్ కనకమేడల ఎలాంటి కథను చెప్పబోతున్నారో అనే ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. మొత్తం మీద ఇప్పటి వరకూ రిలీజైన మూడు పోస్టర్లు సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేసాయి. మరి రానున్న రోజుల్లో ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ను విడుదల చేస్తారో చూడాలి.'భైరవం' చిత్రాన్ని పెన్ స్టూడియోస్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. స్టార్ కాస్టింగ్ తో పాటుగా టాప్ టెక్నీషియన్స్ ఈ ప్రాజెక్ట్ లో భాగం అయ్యారు. శ్రీ చరణ్ పాకాల సంగీతం సమకూరుస్తుండగా.. హరి కె వేదాంతం సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్ గా.. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు. విజయ్ కనకమేడల స్క్రీన్ ప్లే.. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు. ఈ నియో-నోయిర్ యాక్షన్ డ్రామా త్వరలోనే రిలీజ్ చెయ్యాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# కీర్తి సురేష్‌ని తీసుకుంటే సినిమా ఆగిపోతుందన్నారు!

మలయాళ నటి మేనక కుమార్తెగా ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. మహా నటి సినిమా తర్వాత కీర్తి గ్రాఫ్ ఎలా పెరిగిందన్నది తెలిసిందే. పాన్ ఇండియాలోనే అమ్మడికి మంచి గుర్తింపు దక్కింది. లెజెండరీ నటి సావిత్రి పాత్రలో ఆమె అభినయించిన తీరుకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. విమర్శకులు ప్రశంసలు కురిపించారు. ఆ తర్వాత కొత్త సినిమా చేయాలంటే? ఎన్నో విషయాలు సైతం ఆలోచించుకోవాల్సిన ఒత్తిడిని సైతం కీర్తి ఎదుర్కుంది.తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లోనూ ఇప్పుడు కీర్తి సినిమాలు చేస్తోంది. తాజాగా అమ్మడు కెరీర్ తొలి దశను తలుచుకుంది. నేను పరిశ్రమకి వచ్చిన తొలి రోజుల్ని గుర్తుచేసుకుంటే నవ్వొస్తుంది. అప్పుడప్పుడు బాధ గానూ ఉంటుంది. అప్పుడు ఓ మలయాళ సినిమాలో ఛాన్స్ వచ్చింది. నేను మా అమ్మలా నటిని కాబోతున్నాను అని సంబర పడేలో పే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. తర్వాత మరో రెండు సినిమాలకు సంతకం చేసాను.కానీ అవి కూడా మధ్యలో ఆగిపోయాయి. దాంతో నన్నంతా ఐరెన్ లెగ్ అనడం మొదలు పెట్టారు. నన్ను తీసు కుంటే సినిమా ఆగిపోతుందని ప్రచారం చేసారు. కానీ నేను నా ప్రయత్నాలు ఆపలేదు. క్రమంగా వరుస సినిమాలు చేసినా నేను ఎదుర్కున్న అవమానాలు గుర్తొచ్చేవి. కానీ సినిమాని బట్టి నన్ను నేను మెరుగు పరుచుకునే దాన్ని. అన వసరంగా సమయం వృధ్ధా చేయలేదు అని తెలిపింది.ప్రస్తుతం కీర్తి సురేష్ తమిళ్, హిందీ సినిమాలతో బిజీగా ఉంది. రివాల్వర్ రీటా, కన్నె వేది తమిళ సినిమాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. అలాగే హిందీలో బేబీ జాన్ లో నటిస్తోంది. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. ఈ ఏడాది చివర్లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM